AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
మంగళవారం 6, మే 2025 | సంపుటి : 15 సంచిక : 190 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

# అప్పు పుట్టట్లే!

- రాజకీయ ఉచ్చులో సమిధలు కావద్దు
- సమరం కాదు..సంయమనం కావాలి
- మీకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం
- కలసి పనిచేస్తేనే తెలంగాణ బలపడుతుంది
- ఉద్యోగ సంఘాల సమ్మె ప్రకటనలపై సిఎం రేవంత్



ఖజానా అంతంతమాత్రంగానే ఉన్నా..ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని, అందుకు ఉద్యోగులు సమరం చేస్తారా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్న ందుకా సమరం చేస్తారని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు.

వివరాలు 6లో


## పటిష్ఠ భద్రతతో అందాల భామల పోటీలు

- ఎక్కడా లోపం రాకుండా పటిష్ఠ ఏర్పాట్లు
- మే 10 నుంచి 31 వరకు పోటీలపై ప్రత్యేక చర్యలు
- చారిత్రక ప్రాంతాల్లో పర్యటించే వారికి సదుపాయాలు
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



## రహదార్ల మెరుగుకు కృషి

- రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం
- నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
- ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- కాగజ్‌నగర్ వేదికగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



2లో

తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని..అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు.



## ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

కేంద్రమంత్రి బండి సంజయ్

వార్త 2లో

# గాడిలోకి ఆర్టీసీ

- ఉద్యోగాల నియమకాలు.. కొత్త బస్సుల కొనుగోళ్ళు చేశాం
- అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం
- ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనకపడేయవద్దు
- ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన

వార్త 2లో





వార్త 2లో

## కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రోడ్డు కనెక్టివిటీ



వార్త 4లో

## అందాల పోటీపై ఉన్న శ్రద్ధ రైతులపైనా పెట్టండి

బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

## ఉద్యోగ సంఘాలతో చర్చలేవీ

కమిటీ నియిమించినా చర్చలకు పిలవని మంత్రులు
సిఎం వ్యాఖ్యలపై ఉద్యోగ సంఘాల నేతల వ్యాఖ్య

వార్త 2లో

## అంబర్‌పేట, బిహెచ్ఇఎల్ ఫ్లై ఓవర్లకు మోక్షం

ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులు పదినెల్లో పూర్తి
భూసేకరణను త్వరగా పూర్తి చేయాలని సూచన
ప్రారంభించిన కేంద్రమంత్రి నితిని గడ్కరీ

8 లో..



# ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

### కేంద్ర,రాష్ట్రాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి

### రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడగించాలి

### కాగజ్ నగర్ సభలో కేంద్రమంత్రి బండి సంజయ్

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని... అభివృద్ధి విషయంలో కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రాలఅభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ నమ్ముతారని అన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి అభివృద్ధిలో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో హైవేల విస్తీర్ణం 5,100 కి.మీ.కు చేరుకుందని ఆయన అన్నారు. మంత్రి కోమటిరెడ్డి బోళ మంత్రి..మనసులో ఏమి ఉంచుకోడు.. ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహారాష్ట్ర బార్డర్ లో నేషనల్ హైవేకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్. రూ. 3526 కోట్లతో 95 కిలోమీటర్ల మేర ఫోర్ లైన్స్ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ అనగానే వెనుబడిన అనే అపోహ ఉండేది కానీ.. ఆదిలాబాద్ లో రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. అయితే ఆదిలాబాద్‌ను వెనకబడేశారని అన్నారు. గత పాలకులకు ఈ జిల్లాను పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ రాకముందు 2500కి.మీ రహదారులు హైవే ఉండేది. బీజేపీ అధికారంలోకి వచ్చాక 5100 కి.మీ నేషనల్ హైవేలు నిర్మించాం. దేశంలోని జాతీయరహదారుల కోసం లక్షా 20 వేల కోట్లు- కేటాయించాం. తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్లు కేటాయించింది. రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలి. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం విశ్వ గురువు అవుతుంది. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసేందుకు కేంద్రం సిద్ధం. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే రహదారులు సరిగా లేవు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా నిర్మించేందుకు కేంద్రం రెడీగా ఉంది. రాజీవ్ రహదారి నిర్మించిన కాంట్రాక్టర్ సమస్యను పరిష్కరించాలి. రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడించాలని కోమటిరెడ్డిని కోరారు. నితిన్ గడ్కరీ ఎవరు ఏది అడిగినా ఇస్తారని బండి సంజయ్ అన్నారు.

# కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరు రోడ్డు కనెక్టివిటీ

### హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :**

కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీనే లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రూ. 3,694.4 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు జరిగాయని, హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయని.. సమయం తగ్గిందని అన్నారు.తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు...కేంద్రం రూ. 1.25 లక్షల కోట్లు- కేటాయించిందని తెలిపారు. క రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైవేల విస్తీర్ణం 5 వేల కిలోమీటర్లు దాటిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్కరీతో కలసి ఆయన కాగజ్‌నగర్ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాటల్‌ఆడుతూ.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీ-ని పెంచడం మోదీ సర్కార్ లక్ష్యమని అన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు. జాతీయ రహదారుల విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రయాణ సమయం భారీగా తగ్గాయి. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కేంద్రం అంకితభావంతో పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా 7 -టె-క్స్-టైల్ పార్కులు మంజూరు చేస్తే తెలంగాణకు కూడా ఒకటి దక్కింది. రూ.6,330 కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి పరిశ్రమను పునరుద్ధరించుకున్నాం. ఇచ్చిన హామీ ప్రకారం నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు మంజూరు చేశాం. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు ప్రారంభించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని మోదీ ప్రభుత్వం అందజేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

# పెరుగుతున్న ఎండలతో జనం బెంబేలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఎండల తీవ్రత పెరుగుతోంది. అప్పుడప్పుడు వానలు పడినా ఎండలు మాత్రం తగ్గేదేలే అన్నట్లు దంచికొడుతున్నాయి. రానున్న రోజుల్లో మరింతగా విజృంభిచనున్నట్లు-వాతావరణ శాఖ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా.. మే 15 తర్వాత ఎండల తీవ్రత మరింత పెరగనుందని తెలిపింది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. రానున్న రోజుల్లో ఎండలకు తోడుగా 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని పేర్కొంది. 12 జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని తెలిపింది. ఇక, ఈశాన్య తెలంగాణలో మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# ఉద్యోగ సంఘాలతో చర్చలేవీ

### కమిటీ నియిమించినా చర్చలకు పిలవని మంత్రులు

### సిఎం వ్యాఖ్యలపై ఉద్యోగ సంఘాల నేతల వ్యాఖ్య

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా సబ్ కమిటీ ఏర్పాటైనప్పటికీ, ఏడు నెలలు గడిచినా ఒక్క సమావేశం కూడా నిర్వహించకపోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు జగదీశ్వర్ మాట్లాడుతూ.. ఉద్యోగ సంఘాలకు ఎన్నో సమస్యలు ఉన్నాయి., సీఎం రేవంత్ రెడ్డి చర్చకు రావాలని పిలిచారు.. కానీ మంత్రులు మాత్రం చర్చకు సమయం కేటాయించడం లేదని అన్నారు. గత ప్రభుత్వం విజ్ఞప్తులకు స్పందించకపోవడం వాస్తవమే. ఆర్థిక సమస్యలు పక్కన పెట్టినప్పటికీ, విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. మేము సమరం కాదు, ఉద్యమం చేస్తున్నాం. మంత్రుల కోసం గంటల తరబడి ఎదురుచూస్తున్నాం. అడగొద్దు అంటే అడగం. మేమే కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చాం అని ఆయన పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి ముజీబ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అంటే గౌరవం. మీరు తండ్రి పాత్రలో ఉన్నారు. మీరు ఇచ్చిన గంట సమయం మాకు విలువైనది. కానీ, మిగిలిన మంత్రులు మాత్రం మాట్లాడటం లేదు. ప్రజలపై యుద్ధం చేయాలని మేము కోరడం లేదు. సబ్ కమిటీ- అనే మీ ఏర్పాటు- చేసిన బృందం అసలు మాట్లాడటానికి ముందుకు రావడంలేదు. సీఎం చెప్పినట్లే, కొంతమంది సంఘాల నేతలు ప్రభుత్వంతో కుమ్మక్కు అయ్యారు. వాళ్లు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో చూడండి. ప్రభుత్వానికి డబ్బుల్లేవన్న విషయాన్ని మేము అర్థం చేసుకోగలం. కానీ, మాతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయండి. కోట్ల రూపాయలు అడగడం లేదని ఆయన అన్నారు. మొత్తంగా ఉద్యోగ సంఘాలు ప్రభుత్వంపై తమ అంచనాలను స్పష్టంగా తెలియజేస్తూ సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

# రహదార్ల మెరుగుకు కృషి

### రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం


### రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం

### నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు

### ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి

### కాగజ్‌నరగ్ వేదికగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :**







తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని..అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు- చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపుర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు- తెలిపారు. జగిత్యాల-కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు.

ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భంగా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల-కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించుకోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. స్మార్ట్ సిటీలు కాదు...స్మార్ట్ విలేజ్‌లను తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో రెండులక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం రాబోయే రోజుల్లో లక్ష కోట్లు- ఖర్చు చేస్తామని చెప్పారు. గడ్చిరోలీ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు ఆత్మహత్యచేసుకున్న విదర్భలో తాము పనిచేశామని చెప్పారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలన్నారు. వెనుకబడిన జిల్లాలో అభివృద్ధి కోసం మేం పనిచేస్తున్నాం. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలు పెంచుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే మేం నీటి నిల్వలు పెంచేందుకు సిద్ధం. తెలంగాణలో కూడా అలా నీటి సరస్సులను గుర్తిస్తే మేం అభివృద్ధి చేస్తాం అని గడ్కరీ హామీ ఇచ్చారు. మీ సమస్యలను అర్థం చేసుకునే అవకాశం వచ్చింది. రోడ్డు బాగుంటేనే అమెరికా ధనిక దేశం అయింది. తెలంగాణలో కూడా రోడ్లు బాగుంటేనే ధనిక రాష్ట్రం అవుతుందన్నారు. నీరు, ఇంధనం, రవాణా, కమ్యూనికేషన్, ఏఐతో ఏ ప్రదేశమైనా అభివృద్ధి జరుగుతోంది. .శ్రీనగర్, జమ్మూలో36 టన్నెల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆర్ఎస్ఎస్ లో ఉన్నప్పుడు ఆదివాసీలతో కలిసి పనిచేశాం. యువకులకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర దక్కాలి. జగిత్యాల వరంగల్ హైవేకు రూ.1000 కోట్లు-కేటాయించాం అని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీ గోడం నగేశ్, వంశీ, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పాల్వాయి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

# గాడిలోకి ఆర్టీసీ

### ఉద్యోగాల నియమకాలు..కొత్త బస్సుల కొనుగోళ్ళు చేశాం

### అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం

### ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనకపడేయవద్దు

### ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన సరికాదని అన్నారు. సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామరెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్ , ఎస్టీఎంయూ జనరల్ సెక్రెటరీ పున్న హరికృష్ణ, తదితరులు ఉన్నారు. ఆర్టీసీ సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ సంఘాల నేతలు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ సమస్యలపై ఉద్యోగులు ఎప్పుడైనా తనను కలవవచ్చని.. వారికి తానేప్పుడు అందుబాటులోనే ఉంటానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కరించడానికి తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కోసం తమ కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం , ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని..సమస్యలు పరిష్కారమవుతున్నాయని చెప్పారు. సమ్మె చేయొద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి కోసం 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని.. ఒక్కరినైనా ఇబ్బంది పెట్టలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ రూ.400 కోట్లు చెల్లించామని తెలిపారు. 2017 ప్రకారం పే స్కేల్ 21 శాతం ఇచ్చామని..సంవత్సరానికి రూ.412 కోట్ల భారం తమ ప్రభుత్వంపై పడుతోందని చెప్పారు. పీఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.1039 కోట్లు చెల్లించామని వెల్లడించారు. నెలవారీ పీఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి-2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీఎస్ బకాయిలు ఉద్యోగులకు రూ. 345 కోట్లు- చెల్లించామని అన్నారు. 1500 మందిని కారుణ్య నియామకాల కింద విధుల్లోకి తీసుకున్నామని వివరించారు. తమ ప్రభుత్వం టీజీఎస్ ఆర్టీసీలో 3038 మంది ఉద్యోగులను నియమించనుందని చెప్పారు. కొత్త బస్సులు కొనుగోలు చేశామని, తార్నాక ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీగా మార్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసి కార్మికులు సమ్మెకు పిలుపునివ్వడంతో స్పందించిన మంత్రి పొన్నం.. సమ్మె చేయొద్దని, చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఆర్టీసి సమస్యలను ఎప్పుడైనా ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. సమస్యలు వినడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఆర్టీసి పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు. కాగా, తెలంగాణ వ్యాప్తంగా మే 7 నుండి ఆర్టీసి కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలసిందే. ఆర్టీసి పరిరక్షణ, విలీన పక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు కార్మికులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తోంది.

# రసాయన ఎరువుల వాడకం తగ్గాలి

### భూసారాన్ని పెంచితేనే మనుగడ

### ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

### రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో

### తుమ్మల

**వికారాబాద్, అక్షిత ప్రతినిధి :**

వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని,రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అధికా ఉత్పత్తి పేరుతో భూసారం దెబ్బతీస్తున్నారని అన్నారు. దీనిపై రైతులు ఆలోచన చేయాలని అన్నారు. భూసారం దెబ్బతింటే ఏ మందూ పనిచేయదని అన్నారు. రైతు వేదికలో..'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమాన్ని మంత్రితుమ్మల సోమవారం తుమ్మల ప్రారంభించారు. సభాపతి ప్రసాద్ కుమార్, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండ రెడ్డిలతో పాటు- ధరూర్ క్లస్టర్ పరిధిలోని రైతులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ సన్నద్ధంలో భాగంగా శాస్త్రవేత్తలు రైతులను సమాయత్తం చేశారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలని తుమ్మల అన్నారు. యూరియా అధికంగా వాడి, మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని సూచించారు. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్ళీ పునరుద్ధరించనుందని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు- అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆరేళ్లకు వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు- రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ పునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం వైద్యానికి విద్యకు అధిక ప్రాధాన్యత

### తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

ఈ సందర్భంగా తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడతూ. సిఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా సూర్యాపేట నియోజకవర్గం పరిధిలో 11 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. పేదల ఆరోగ్యానికి అత్యదిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లోనే 1000 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ఇచ్చిందని కానీ పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. సిఎం ఆర్ ఎఫ్ పథకంపేదలకువరమనిఅన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు చికిత్స కోసం తమను సంప్రదిస్తే ఈ పథకం ద్వారా సహాయం చేస్తామని అన్నారు. సిఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా నిధుల విడుదలకు సహకరించిన జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా ఇంఛార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్గొండ ఎంపి రఘువీర రెడ్డి కి తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు షఫీవుల్లా, వెలుగు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్,రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# గిఫ్టింగ్ స్టూడియో ను ప్రారంభించిన సాయిబాబా



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ చిత్రపురి కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన వి ర్రాప్ గిఫ్టింగ్ స్టూడియో ను ముఖ్య అతిథిగా పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన వి ర్రాప్ గిఫ్టింగ్ స్టూడియో వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎక్కడెక్కడికో వెళ్లి గిఫ్ట్ ఐటమ్స్ మరియు ఇతర వస్తువులు తెచ్చుకునేవాళ్ళమని, నేటి అత్యాధునిక టెక్నాలజీ తో మారుతున్న కాలంతో అన్ని మనకి దగ్గర్లోనే దొరకడం సంతోషకరమైన విషయంమని, అదే విధంగా ప్రజలకు అందుబాటు ధరలు ఉంచి, దిగువ మధ్య తరగతి వారికి కూడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు హరి కృష్ణ మరియు స్నేహ, డిఎస్ఆర్ గ్రూప్ డైరెక్టర్ అమూల్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎల్.మాధురికి కెమిస్ట్రీలో పీహెచ్డీ



**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని పి.ఎల్.మాధురి డాక్టరేట్ కు అర్హత సాధించారు. గోధుమ గడ్డి ఆకులను సూక్ష్మ క్షయకరణ, క్యాపింగ్ ఏజెంట్ గా ఉపయోగించి మెటల్ ఆక్సైడ్ నానోకంపోజిట్లను సంశ్లేషణ ద్వారా నీటి కాలుష్య నివారణకు పర్యావరణ అనుకూల విధానాన్ని అన్వేషించడంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.ఫణి రాజా సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ మాధురి చేసిన అత్యుత్తమ పరిశోధన స్థిరమైన శాస్త్రం, పర్యావరణ కాలుష్య నివారణకు గణనీయమైన సహకారాన్ని అందిస్తుందన్నారు. ఈ పర్యావరణ అనుకూల పద్ధతి ఫోటోకాటలిటిక్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో జింక్ ఆక్సైడ్-కార్బన్, కాపర్ ఆక్సైడ్, మాగ్నెటైట్-కార్బన్, నికెల్ ఆక్సైడ్ వంటి నానోకంపోజిట్లను ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. నీటి శుద్ధి కోసం తక్కువ వ్యయంతో కూడిన, సమర్థవంతమైన నానోమెటీరియల్స్ అభివృద్ధి చేయడానికి సేంద్రియ వ్యవసాయ వ్యర్థాలను ఎలా సమర్థంగా ఉపయోగించవచ్చో ఈ అధ్యయనం వెల్లడిస్తుందన్నారు. డాక్టర్ మాధురి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రేజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పరివర్తనాత్మక విద్యా ప్రయత్నాల ద్వారా పరిశోధన నైపుణ్యం, ఆవిష్కరణలను పెంపొందించే లక్ష్యంతో గీతం ముందుకు సాగుతోందని తెలియజేశారు.

# ఓక్షిత హిల్ వ్యూ కాలనీలో వరదనీటి సమస్యలపై పరిశీలన





### శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్

**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

గాజుల రామారం డివిజన్‌లోని ఓక్షిత హిల్ వ్యూ కాలనీలో భూగర్భ డ్రైనేజీ మరియు వరద నీటి సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ సోమవారం ఉదయం అధికారులతో కలిసి పరిశీలన చేపట్టారు. కాలనీలో నెలకొని ఉన్న తాత్కాలిక సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కార మార్గాలు అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "వర్షాకాలంలో వచ్చే వరదనీటి నిలిచిపోయే పరిస్థితులు ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ఈ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాల్సిన అవసరం ఉంది. డ్రైనేజీ వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడం ద్వారా ఈ సమస్యను శాశ్వతంగా తొలగించగలం" అని అన్నారు. అధికారులు ప్రజలతో మంతనాలు జరిపి, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ ఇంజనీర్ చెన్నారెడ్డి, ఈఈ కిష్టప్ప, వాటర్ వర్క్స్ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఓక్షిత హిల్ వ్యూ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణ, సభ్యులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూమిని రైతులని విడదీయలేనిదే భూ భారతి

### సాంస్కృతిక సారధి టీం లీడర్ శ్రీకాంత్



**తిరుమలగిరి/ నాగారం, అక్షిత ప్రతినిధి:-**

నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో భూ భారతి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అవగాహన కళాజాత సమావేశంలో రైతులను గ్రామస్తులను ఉద్దేశించి సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ రైతులను భూమిని విడదీయలేనిదే భూ భారతి చట్టం అని మాట్లాడినారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి చట్టం అందరికీ అందుబాటులో ఉంటాయి ఎవరైనా భూ హక్కుల రికార్డు అసైన్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు ఈ వెసులుబాటులు ఏవి ధరణి చట్టంలో లేవు ఇప్పుడు వచ్చిన భూ భారతి చట్టంలో పొందుపరచడం జరిగింది ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి టీం సభ్యులు, ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, దప్పు ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మది ప్రవంతి, పోతరాజు శిరీష, ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి జిల్లా కార్యదర్శి, టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ జన్మదిన వేడుకలు..



**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి.**

. సోమవారం రోజు సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు లోని ఆయన నివాసం లో మిత్రులు కార్యకర్తల మధ్యన బిజెపి జిల్లా కార్యదర్శి, టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. తన మిత్రులు పార్టీకార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ప్రజా సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుండి మహిళలు అందేల చూస్తూ మరియు అనాధ పిల్లలు, అనాధ వృద్ధులకు.., ప్రజా శ్రేయస్సు కోసం అనునిత్యం తపన పడే ఒక మంచి నాయకుడు.., కోవిడ్ – 19లో నాడు చేసి సేవల వర్ణతీతం, అందరి ఆదరాభిమానం మన్నలు పొందారు..ఇలాంటి గొప్ప మనసున్న నాయకులు మన ఆత్మ బంధువు ఈరోజు వారి పుట్టినరోజు సందర్భంగా బైండ్ల కుమార్, బిజెపి సీనియర్ నేత జిల్లా కార్యదర్శి %ు% టెలికాం బోర్డు సభ్యులు కి మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పటాన్చెరు 113వ డివిజన్ గౌతం నగర్ భూత్ అధ్యక్షులు చిట్ల కుందన్ ముదిరాజ్ మరియు చిట్ల.శివ కుమార్ ముదిరాజ్, పి ఆర్, మీడియా కన్సల్టెంట్ ఉ.ఈ సందర్భంగా టెలికం బోర్డు మెంబర్ కుమార్ మాట్లాడుతూ.., తనకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కి సన్మానం

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

బీహార్ హమాలీలు కలిసికట్టుగా ఉండి పనులు పూర్తి చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.సోమవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్కమిటీకార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కి బీహార్



హమాలీలు ఘనంగా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇతర రాష్ట్రాల నుండి 300 మంది హమాలీలు రమేష్ ఆధ్వర్యంలో వచ్చి బకెట్, రైస్ మిల్లర్లు, వ్యవసాయ మార్కెట్ లలో పనిచేయడంఅభినందనీయమన్నారు. ఇక్కడ ఉన్న హమాలీలకు కూడా పోటీ తత్వంలో ముందుండి పనిచేయాలని అన్నారు.రైతులు పండించే పంటను ఎగుమతి దిగుమతి చేస్తూ అందరికీఅందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. కమిషన్ దారులకు నమ్మకంగా ఉండి పనిచేయాలని తెలిపారు.రైతులతోహమాలీలుకలిసిమెలిసిఉండాలన్నారు.హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా నాకువెంటనేతెలియపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ హమాలీ సంఘం మేస్త్రీ రమేష్ శర్మ, రూరల్, మనోజ్, మక్కాం, అజయ్ ముఖి, అనిల్, పవన్, హాసిక్, ప్రకాష్ జాదవ్,పిసిల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ డివిజన్ మక్త లో భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం...



**..ప్రజలు బిజెపి వైపు మల్లుతున్నారు నిరంతరం వారికి అందుబాటులో ఉండాలి. రవికుమార్ యాదవ్..**


**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ఒక లక్ష్యం, ఒక కల సాకారం కావడానికి పునాది వేసుకోవడానికి, ఇక్కడ కూర్చుని ప్రజల సమస్యల గురించి చర్చించి ,భవిష్యత్తు ప్రణాళికలు రచించి చర్చించి ప్రజల కష్టాలు తీర్చే కేంద్రంగా పార్టీ ఆఫీస్ ఉండాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ మక్త మహబూబ్ పేట్ గ్రామం లో గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని రవి కుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన కార్యాలయం ప్రజలకు,నాయకులకు మధ్య వారధిగా నిలవాలని, ఇది నిరంతరం ప్రజల గొంతు వినిపించే కేంద్రంగా, వారి ఆకాంక్షలను ప్రతిబింబించే వేదికగా ఉండాలన్నారు. ఇక్కడ ప్రతి ఒక్కరి మాట వినాలి, సమస్యల అర్థం చేసుకొని సాధ్యమైనంత వరకు పరిష్కారం చూపాలని రవికుమార్ యాదవ్ కోరారు. ఈ సందర్భంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ,పార్టీ పరమైన విషయాలు చర్చించడానికి ఈ కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని విజయవంతంగా పనిచేసి,రాబోయే రోజుల్లో మరింత మంచి సేవలు అందించాలని నిర్వాహకులను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు నాగులు గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మాణిక్ రావు, శ్రీనివాస్, పట్టాభిరామ్, మల్లేష్, రాము, శివరాజ్, శివారెడ్డి, కుమారస్వామి, నరసింహ రాజు, విజయేందర్,సురేష్, సోను, మన్యం, రవి కాంత్, ప్రవీణ్ గౌడ్, బాలు యాదవ్, నాగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుక లో పాల్గొన్న సాయిబాబా

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. సోమవారం రోజున జిల్లెల గూడ జే.వై.ఆర్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు మహేశ్వరం శాసనసభ్యులు శ్రీమతి పట్లోళ్ల సబిత ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకకు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా గారు. కార్యక్రమంలో భాగంగా సబితా ఇంద్రా రెడ్డి ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దారుకుపల్లి నరేష్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.




www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# అమరావతి... నాడు మట్టి...నేడు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం పున:ప్రారంభోత్సవం ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగింది. చాలా ఆలస్యంగానైనా ఈ పున:ప్రారంభం జరిగినందుకు అందరూ సంతోషిస్తున్నారు. దేశంలో కొన్ని రాజధానుల నిర్మాణం, నిర్ణయంలో ముందు వెనకలు నిజమే కానీ ఈ విధంగా ఒకే చోట ఒకే ప్రధాని రెండుసార్లు ప్రారంభించడం జరిగి ఉండదు. దేశంలోనూ రాష్ట్రంలోనూ నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితులు, రాజకీయ పార్టీల అవకాశవాద పోకడలకు అద్దం పట్టే సందర్భం ఇది. 2015లో అక్టోబర్‌లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఇదే కూటమి అధికారంలో ఉన్నప్పుడే అమరావతికి శంకుస్థాపన జరిగింది. జనసేన అధిపతి పవన్ కల్యాణ్ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం మినహా మిగిలిన వాతావరణం అచ్చం అదే. అందరూ వాళ్లే అయినప్పుడు పదేళ్ల ఆలస్యంగా మళ్లీ ప్రారంభించుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందన్న ప్రశ్న అనివార్యం.



అప్పుడు కూడా ఇదే నాయకులు ఇవే మాటలు చెప్పడం విన్న ప్రజలకు ఈ సందేహం రావడం సమర్థనీయమే. 2015-19 మధ్య కాలమంతా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఆ దశలో సింగపూర్ భాగస్వామ్యం గురించి గొప్ప ప్రచారం కూడా జరిగినప్పటికీ రాజధాని ముందుకు కదల్లేదు ఎందుకు? శాసనసభ చర్చలో ఈ రాజధానికి మద్దతు ప్రకటించి, అధికారంలోకి వస్తే తాము దాన్ని నిలిపివేస్తామన్న ప్రచారంలో నిజం లేదని భరోసా ఇచ్చిన వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి హయాంలో అది ఎందుకు నిలిచిపోయింది? అప్పుడు, ఇప్పుడు, మధ్యలో జగన్ హయాంలోనూ రాష్ట్ర పాలకులతో రాజకీయ సాన్నిహిత్యం నడిపిన, వెంట తిప్పుకున్న ప్రధాని మోడీకి ప్రతిష్టంభనతో సంబంధం లేదా? జగన్ దాన్ని నిలిపివేసినప్పుడు అధికారికంగా గాని, రాజకీయంగా గాని జోక్యం చేసుకున్నది లేదు. రాజధాని పూర్తిగా రాష్ట్ర శాసనసభ నిర్ణయమని ఉన్నత న్యాయస్థానాల్లో అఫిడవిట్‌లు కూడా దాఖలు చేశారు. కేంద్రం ఆధ్వర్యంలోని 40 సంస్థలకు విలువైన భూములు కేటాయించినప్పటికీ ఏ నిర్మాణాలూ చేసింది లేదు. ఇన్ని అనుభవాలు ఉన్నాయి కనుక పున: ప్రారంభోత్సవం ఎంత ఆర్భాటంగా జరిపినా ఆచరణలో ఏం జరుగుతుందన్న ప్రశ్న తప్పనిసరి.

### నిర్దిష్టమైన ప్రకటనలు, నిధుల మంజూరు ఏవీ!

గతం ఏమైనప్పటికీ అమరావతిలో కదలిక రావడాన్ని స్వాగతించవచ్చు. కానీ చరిత్ర పునరావృతం అవుతుందన్నట్లు నరేంద్ర మోడీ ప్రసంగం సాగింది. 2017లో వచ్చినప్పుడు ఎలాంటి ఆర్థిక సహాయం ప్రకటించింది లేదు. ప్రత్యేక హోదాకు విభజన చట్టంతో పాటు అవకాశం కల్పించిన చంద్రబాబు అడిగింది, మోడీ ఇచ్చింది శూన్యం. రూ.42 వేల కోట్ల మేరకు ఆర్థిక సహాయం కావాలని అప్పట్లో ప్రభుత్వం అడిగితే కేంద్రం రూ.1500 కోట్లు మాత్రమే సచివాలయం, శాసనసభ, రాజ్‌భవన్ వంటి వాటి కోసం కేంద్రం సహాయం చేసిందని అన్నారు. అవీ తాత్కాలిక నిర్మాణాలుగానే ఉండిపోయాయి. ఉత్సాహం కోసం నాడు చంద్రబాబు గ్రామ గ్రామాల నుంచి మట్టి తెప్పిస్తే%ొ% నేను సైతం అన్నట్టుగా మోడీ ఢిల్లీ నుంచి మట్టి, నీళ్లు తీసుకువచ్చి హాస్యాస్పద సన్నివేశం సృష్టించారు. దేశమంటే మట్టి కాదోరు అన్న గురజాడ సూక్తికి పూర్తి విరుద్ధంగా వ్యవహరించారు. ఈ పున:ప్రారంభంలో ఆ మట్టి, నీళ్లు కూడా లేకపోవడం%ొ%.ఒట్టిమాటలు కట్టిపెట్టోరు అన్న గురజాడనే మరోసారి తలపించింది. ఎందుకంటే ఈసారి కూడా నిర్దిష్టమైన ప్రకటనలు గాని, నిధుల మంజూరు కానీ లేవు. ప్రపంచ బ్యాంకు, హడ్కోల నుంచి రూ.50 వేల కోట్ల అప్పు మాత్రం ఇప్పిస్తున్నారు. నక్షత్రకుడిలా వాళ్ళు మోడీ కన్నా ముందుగానే అమరావతి సందర్శించి ఆదేశాలు జారీ చేసి వెళ్లారు. కనీసం కేంద్ర ప్రభుత్వ సంస్థలను వేగంగా పూర్తి చేస్తామన్న హామీ కూడా మోడీ నుంచి వచ్చింది లేదు. కనెక్టివిటీ, రాకపోకల సంబంధాల పెరుగుదల గురించే ఆయన ఎక్కువగా మాట్లాడారు.చంద్రబాబు సాంకేతిక విజన్ గురించి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉండగానే తాను అధ్యయనం చేశానని మోడీ ప్రశంసలు కురిపించడం బాగానే ఉంది కానీ 2018లో వీరిద్దరూ విడిపోయి ఎంతగా ఆరోపణలు చేసుకున్నారో ఎలా మర్చిపోతాం? మోడీ నాయకత్వం ఉన్నందువల్లే భారతదేశం ప్రపంచ శక్తిగా ఆవిర్భవించిందని చంద్రబాబు పొగిడితే, బాబు దార్శనికత వల్లే అమరావతి పున: ప్రారంభమవుతోందని మోడీ కొనియాడారు. కేంద్ర వైఖరిలో మార్పును సూచించే ప్రకటనలు, నిధుల విడుదల లేకుండా, నిర్మాణం చేపట్టకుండా మోడీ వచ్చారని మురిసిపోవడంలో ఔచిత్యం ఉందా? భుజం కాయటం, అండగా నిలబడటం లాంటి మాటలు రాజధాని పూర్తి చేస్తాయా? జగన్ ప్రభుత్వం అమరావతిని ఉన్న ఫళాన నిలిపివేసినప్పుడు కూడా మోడీ ఆయనతో ఉన్నారు. అమరావతి ఉద్యమం పట్ల బిజెపి వైఖరి ఏమిటి అన్నది కూడా చాలా కాలం పాటు అయోమయంగానే ఉండింది. చివరకు రైతులు తిరుపతి యాత్ర చేసిన సమయంలోనే బిజెపి బహిరంగంగా మద్దతు తెలిపింది. ఏది ఏమైనా రాజధాని నిర్మాణం భారం ఏపీ ప్రభుత్వమే మోయాలి అన్నది మోడీ వైఖరిగా స్పష్టమవుతుంది. ప్రపంచ బ్యాంకు అప్పు కేంద్రమే చెల్లిస్తుందని ఏపీ బిజెపి నాయకులు చెప్పే మాటలకు ఆధారంగా అధికార పత్రం ఏమైనా ఉందా? మధ్యలో దాన్ని నిలిపివేసిన జగన్ పైన కూడా ఆయన ఏమీ పెదవి మెదపలేదు.

### సందేహాల మధ్య 'నమో' భజన

బాబు, పవన్, లోకేష్‌ల విషయానికి వస్తే అమరావతి నరేంద్ర మోడీ భజనతో మార్మోగింది. నమో మిసైల్ అని కూడా లోకేష్ అభివర్ణించారు. కాశ్మీర్‌లో ఉగ్రవాద మారణకాండ నేపథ్యంలో పాకిస్తాన్‌తో ఏర్పడిన ఉద్రిక్తతలను ప్రస్తావిస్తూ మోడీని మహాశక్తిగా అలౌకిక భాషలో కీర్తించటం హాస్యాస్పదం. అన్ని పార్టీలు ఉగ్రవాదంపై పోరాటానికి మద్దతునిచ్చిన మాట నిజమే. వ్యక్తిగతంగా మోడీ ఏదో ఒంటరిగా పోరాడుతున్నట్లు చెప్పడం అశేష ప్రజానీకాన్ని తక్కువ చేయటం లాంటిదే. ఈ ముగ్గురి ప్రసంగాలలోనూ జగన్ నిర్వాకాన్ని తీవ్రంగానే అభిశంసించారు. కానీ ఆయనకు మోడీ ఆశీర్వాదాలు అందించారనే అంశాన్ని దాటేశారు. రాజధాని నిలిచిపోయిన సమయంలో పోరాడిన రైతులను, ముఖ్యంగా మహిళలను ప్రశంసించటం బాగుంది ౹లు చేయలేకపోయిన పరిస్థితిని మాత్రం చెప్పలేదు.

# కల్మెట్ తండా, దర్గా గ్రామ అభివృద్దే నా ధ్యేయం

## గడప గడపకు కార్యక్రమంలో మధు నాయక్



**పాలకీడు అక్షిత ప్రతినిధి.**

పాలక వీడు ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా గడప గడపకు మధు నాయక్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని గిరిజన నాయకుడు,కాంగ్రెస్ పార్టీ పాలకవీడు మండల కార్యదర్శి కేళావత్ మధు నాయక్ అన్నారు.సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా జాన్ పహాడ్ దర్గా లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తను జన్మించిన కల్మెట్ తండా లో గడప గడపకు కార్యక్రమానికి మధు నాయక్ శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మధు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్తూ, కల్మెట్ తండా గ్రామ సమస్యలను గడప గడపకు కార్యక్రమం లో గుర్తించి వాటి పరిష్కారానికి భారీ నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు మండల నాయకుల దృష్టిలో తీసుకువెళ్లి కల్మెట్ తండా సమస్యలను పరిష్కిస్తానని తెలిపారు. కల్మెట్ తండా గ్రామంలో విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో ప్రాధాన్యతకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో మోతిలాల్ నాయక్, చంద్రశేఖర్ నాయక్,దీప్లా నాయక్,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా వివిధ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులకు శ్రేయోభిలాషులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# అందాల పోటీపై ఉన్న శ్రద్ధ రైతులపైనా పెట్టండి

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు**

**ఇవన్నీ ప్రభుత్వ హత్యలుగానే గుర్తించాలి**

**ఎక్కడా ముందుకు సాగని ధాన్యం కొనుగోళ్లు**

**అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

:ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మరణాలకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యులని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గు చేటుని విమర్శించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామ ర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతున్నల గుండె కోత వినిపించడం లేదా? అని ప్రశ్నించారు.సాగునీళ్లు అందించడంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో, కొనుగోలుచేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదని.. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 15న జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దూలూరు వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో జలపతిరెడ్డి అనే రైతు మృతి చెందాడని, ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో హనుమండ్ల ప్రేమలత అనే మహిళా రైతు హఠాన్మరణం చెందిందని, ఏప్రిల్ 22న మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మదనతుర్తి కొనుగోలు కేంద్రంలో బిర్రు వెంకన్న ప్రాణాలు కోల్పోయాడని, ఏప్రిల్ 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం నేర్పుతూ చింతకింది హనుమయ్య కుప్పకూలాడని తెలిపారు. ధాన్యపు రాశులే సాక్ష్యంగా, కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మరణాలకు బాధ్యులు అని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల మీదకు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీళ్లు అందించడంలో వైఫల్యం, కొనుగోలు





కేంద్రాలు ఏర్పాటు- చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమని హరీశ్‌రావు అన్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. రైతులు ప్రాణులు కోల్పోతుంటే ఏం ముఖం పెట్టుకొని వేడుకలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని హరీశ్‌రావు అన్నారు. ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పినందుకు, ఇంకెందుకో తెలియదు గానీ ప్రకృతి పగ పట్టినట్టుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని.. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం ధాన్యం కొనుగోళ్ల పక్రియ ప్రహసనంగా మారిందని అన్నారు. ధాన్యం అమ్మిన డబ్బులు 10 రోజులు దాటుతున్నా రైతులకు చెల్లించడం లేదని తెలిపారు. ధాన్యం డబ్బులు 48 గంటల్లోనే చెల్లించాలని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన మాటలు ఉత్త మాటలే అయ్యాయని అన్నారు. 70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటి వరకు 24.43 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని అన్నారు. దీని విలువ రూ. 5664 కోట్లుత అని.. చెల్లించింది మాత్రం రూ. 3163 కోట్లు అని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్వాహకుల అలసత్వం.. ఫలితంగా అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి వారాల కొద్దీ వేచి చూసినా కాంటాలు కావడం లేదని హరీశ్‌రావు తెలిపారు. టార్పాలిన్ కవర్లు ఇవ్వకపోవడంతో, అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతున్నాయని అన్నారు. వివిధ కారణాలు చెప్పి 5 కిలోల దాకా తరుగు తీస్తుండటం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నదని చెప్పారు. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ, తడిచిన ధాన్యం వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం, పది రోజుల నుంచి కొనుగోలు పక్రియ జరగడం లేదని విమర్శించారు. మార్కెట్లో వంద లారీలు ధాన్యం తడిసిపోయి ఉన్నాయని, వడ్ల కుప్పల మీదనే రైతులు ప్రాణాలు వదులుతున్నారని హరీష్ రావు అన్నారు. ఇప్పటికే ఐదుగురు రైతులు ధాన్యపు కుప్పల మీదనే ప్రాణాలు వదిలారన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# వన్డేల్లో 124 రేటింగ్ పాయింట్లతో భారత్ అగ్రస్థానం

## టెస్టుల్లో ఆసీస్ దే పై చేయి! ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ జోరు

**అక్షిత ప్రతినిధి :**

అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజా వార్షిక ర్యాంకింగ్స్ ప్రకారం భారతదేశం, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు అన్ని ఫార్మాట్లలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. మే 2024 నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లను 100 శాతం బేస్‌గా తీసుకుని, గత రెండు సంవత్సరాల మ్యాచ్‌లను 50 శాతం విలువతో లెక్కించి విడుదల చేసిన ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ టీ20, వన్డే ఫార్మాట్లలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఆస్ట్రేలియా తన సింహాసనాన్ని మళ్లీ కైవసం చేసుకుంది. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ విజేత అయిన ఆస్ట్రేలియా 126 రేటింగ్ పాయింట్లతో టెస్ట్ ఫార్మాట్‌లో నంబర్ వన్ జట్టుగా ఉంది. ఇది రెండవ స్థానంలో ఉన్న ఇంగ్లాండ్‌పై 13 పాయింట్ల ఆధిక్యం. ఇక ఈ ఏడాది ఆస్ట్రేలియాతో ఫైనల్‌లో తలపడనున్న దక్షిణాఫ్రికా 111 పాయింట్లతో మూడవ స్థానంలో ఉండగా, భారత్ నాల్గవ స్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఐర్లాండ్ జట్లు వరుసగా టాప్ 10లో స్థానం పొందాయి. ఇక వన్డేల్లో భారత్ 124 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా (రెండు జట్లు 109 పాయింట్లు) భారత్‌కు వెనుకంజలో ఉన్నా, శ్రీలంక, పాకిస్తాన్ (104 పాయింట్లు) కూడా పోటీగా నిలుస్తున్నాయి. ఈ జాబితాలో దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ వంటి జట్లు దిగువ స్థానాల్లో ఉన్నాయి. అదే విధంగా టీ20 ఫార్మాట్‌లోనూ భారత్ తన ఆధిపత్యాన్ని మరింత బలంగా చూపించింది. ఇటీవలే టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు 271 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ ఉన్నారు. దక్షిణాఫ్రికా, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వరుసగా ఆరెవ నుండి పదవ స్థానాల్లో ఉన్నాయి. ఈ ర్యాంకింగ్స్ చూస్తే, భారత్ తన పరాక్రమాన్ని పరిపూర్ణంగా ప్రదర్శించడమే కాక, భవిష్యత్తులో కూడా అన్ని ఫార్మాట్లలో ప్రభావాన్ని కొనసాగించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టంగా తెలుస్తోంది. ఈ ర్యాంకింగ్స్ భారత్‌కు విశ్వాసాన్ని అందించడమే కాక, రాబోయే టోర్నమెంట్లకు సన్నద్ధమవ్వడానికి మోటివేషన్‌ను కూడా ఇస్తున్నాయి. టీ20 వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలకు ముందు, భారత్ అన్ని ఫార్మాట్లలో టాప్ ర్యాంక్‌ను కొనసాగించడమే కాక, యువతరం ఆటగాళ్లను బలోపేతం చేయడంపై కూడా దృష్టి పెట్టనుంది. బీసీసీఐ వ్యూహాత్మకంగా స్క్వాడ్‌ను రొటేట్ చేస్తూ, అనుభవం, యువ శక్తికి సమతౌల్యాన్ని తీసుకువచ్చే దిశగా ముందుకు సాగుతోంది. ఇదే ధోరణిలో కొనసాగితే, భారత్ అంతర్జాతీయ క్రికెట్‌లో గల గ్లోబల్ డామినెన్స్‌ను మరింత పటిష్టం చేసే అవకాశముంది.



## ప్రతి మ్యాచ్ గెలిస్తేనే సన్ రైజర్స్ కు ప్లే ఆఫ్ అశలు సజీవం

**అక్షిత ప్రతినిధి :**

సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగే 2025 సీజన్‌లో మ్యాచ్ 55లో ఢిల్లీ క్యాపిటల్స్ తో తలపడేందుకు రెడీగా ఉంది. సన్‌రైజర్స్ 10 మ్యాచ్‌లలో కేవలం మూడు మాత్రమే గెలవడతో ప్లే ఆఫ్‌నకు అర్హత సాధించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. అయితే ఇకనుంచి ప్రతి మ్యాచ్ లోనూ విజయం సాధిస్తే నాలుగో స్థానం దొరుకుతుందా అని ఫాన్స్ ఆశగా చూస్తున్నారు. ఒక్క మ్యాచ్ ఓడినా, సన్‌రైజర్స్ ఇంటి బాట పట్టాల్సిందే. అహ్మదాబాద్‌లో జరిగిన అధిక స్కోర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో 38 పరుగుల తేడాతో సన్ రైజర్స్ ఓటమి పాలైంది. పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని జట్టు ఈ సీజన్‌లో తీవ్ర నిరాశ పరిచారు. టాప్ ఆర్డర్ నిలకడలేమి.. మిడిలార్డర్ లో క్లాసెన్, అప్పుడప్పుడు అనికేత్ వర్మ మాత్రమే పరవాలేదనిపిస్తున్నారు. ప్లే ఆఫ్ ఆశలు సన్నగిల్లగా.. ఈ మ్యాచ్ లో కచ్చితంగా నెగ్గాలి. లేకపోతే ఇతర జట్ల ప్లే ఆఫ్ ఆశలు దెబ్బతీయడం తప్పా ఏం ఉండదు. సీజన్ సెకండాఫ్ లో డీసీ ఇబ్బందులు పడుతోంది. చివరి ఆరు మ్యాచ్‌లలో నాలుగు ఓడిపోయింది. టోర్నమెంట్ లో నెక్స్ట్ స్టేజీకి వెళ్లాలంటే ఈ మ్యాచ్ లు కీలకం. ప్లేఆఫ్ పోటీ తీవ్రతరం అవుతున్నందున, అక్షర్ పటేల్ జట్టు మళ్లీ గాడిన పడాలని చూస్తోంది. ఈ రెండు జట్లు ఈ సీజన్ ప్రారంభంలో మ్యాచ్ లో క్యాపిటల్స్ 7 వికెట్ల తేడాతో గెలుపొ సాధించింది.



# కోలుకున్న స్టాక్ మార్కెట్లు

## సెన్సెక్స్ 260, నిఫ్టీ 12 పాయింట్ల లాభం

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా లాభపడ్డాయి. అమెరికా-భారత్ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశాలుండటం, రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లుకావడం మదుపరులను కొనుగోళ్ల వైపు నడిపించాయి. వీటికి తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఎగబడి కొనుగోళ్లు జరపడం, అంతర్జాతీయ మార్కెట్లు ఆశాజనకంగా ట్రేడవడంతో సూచీలకు ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇంట్రాడేలో 900 పాయింట్లకు పైగా లాభపడిన 3 0 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 259.75 పాయింట్లు అందుకొని 80,501.99 వద్ద ముగియగా, మరో సూచీ నిఫ్టీ 12.50 పాయింట్లు పెరిగి 24,346.70 పాయింట్లకు చేరుకున్నది. ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించడంతో అదానీ పోర్ట్ షేరు 4 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు బజాజ్




ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎస్బీఐ, మారుతి, టాటా మోటర్స్, ఐటీసీ, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ముగియగా..నెస్లె, ఎన్‌టీపీసీ, కొటక్ మహీంద్రా బ్యాంక్, పవర్‌గ్రిడ్, టైటాన్ షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా సర్వీసెస్ 1.67 శాతం అధికంకాగా, ఆయిల్ అండ్ గ్యాస్, ఎనర్జీ, ఐటీ రంగ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించగా..టెలికం, కన్స్యూమర్ డ్యూరబుల్, పవర్, యుటిలిటీ, మెటల్, రియల్టీ రంగ షేర్లు నష్టపోయాయి.

## బ్యాంకులపై ఆర్బీఐ భారీ జరిమానా

ముంబై,

నాలుగు బ్యాంకులకు రిజర్వు బ్యాంక్ షాకిచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకుగాను ఐసీఐసీఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాతోపాటు మరో రెండు బ్యాంకులపై భారీ స్థాయిలో జరిమానా విధించింది. వీటిలో ఐసీఐసీఐ బ్యాంక్‌పై రూ.97.80 లక్షలు, బ్యాంక్ ఆఫ్ బరోడాపై రూ.61.40 లక్షలు, ఐడీబీఐ బ్యాంక్‌పై రూ.31.8 లక్షలు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రపై రూ.31.80 లక్షల చొప్పున విధించింది. కేవైసీ నిబంధనలు పట్టించుకోకపోవడం, సైబర్ సెక్యూరిటీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వల్లనే జరిమానా విధించింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## ఎస్బీఐలో 18 వేల ఉద్యోగాలు

### బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి వెల్లడి

**న్యూఢిల్లీ,**

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) భారీ స్థాయిలో ఉద్యోగులను నియమించుకోవడానికి సిద్ధమైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 18 వేల మంది సిబ్బందిని నియమించుకోనున్నట్టు బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు. ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2025-26 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 18 వేల మంది సిబ్బందిని రిక్రూట్ చేసుకోనున్నట్టు, వీరిలో 13,400 మంది క్లరికల్ కాగా, మరో 3 వేల మంది ప్రొబెషనరీ ఆఫీసర్లు, 1,600 మంది స్పెషలిస్ట్ ఆఫీసర్ స్థాయి సిబ్బందని పేర్కొన్నారు. ఈ నూతన ఆర్థిక సంవత్సరంలోనూ నికర వడ్డీ మార్జిన్లు మరింత తగ్గుముఖం పట్టే అవకాశాలున్నాయని, రిజర్వుబ్యాంక్ ఇటీవల తగ్గించిన వడ్డీరేట్లే కారణమన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో బ్యాంక్ నికర లాభం 10 శాతం తగ్గి రూ.18,643 కోట్లకు పరిమితమవగా, ఆదాయం రూ.1,43,876 కోట్లకు చేరుకున్నట్టు వెల్లడించింది.

## సిపిఐ నాయకులు ముళ్ళ జానయ్యకు మాతృవియోగం.

నివాళులర్పించిన సిపిఐ నేత ధనుంజయ నాయుడు.



పాలకీడు అక్షిత ప్రతినిధి.

పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు ముళ్ళ జాలయ్య మాతృమూర్తి ముళ్ళ సంతోషమ్మ వయోభారంతో గుండెబోయిన గూడెం గ్రామంలో మృతి చెందారు. ఆమె పార్థీవ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు మాట్లాడుతూ..... కడుపు పేదరికంలో పుట్టినా... తన కుమారులను ప్రయోజకులు చేయడంలో సంతోషమ్మ కృత కృత్యురాలయిందని, సమాజం కోసం ఉపయోగపడే ముళ్ళ జానయ్య లాంటి కమ్యూనిస్టు నాయకుడికి జన్మనిచ్చిందని, ఆయన కొనియాడారు. నివాళులర్పించిన వారిలో పాలక వీడు నేరేడుచర్ల మఠంపల్లిమండలాల సిపిఐ కార్యదర్శులు ముళ్ళ జానయ్య కత్తి శ్రీనివాసరెడ్డి, అమరారపు పున్నయ్య,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు యల్లబోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలుకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ నాయకుడు పరీకే భరత్ పాల్గొన్నారు.

## పాలీసెట్ ప్రవేశ పరీక్ష కై ఉచిత కోచింగ్

చేర్యాల, అక్షిత ప్రతినిధి:




సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 5 నుండి 12వ తేదీ వరకు డిప్లమా కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే పాలీసెట్ ప్రవేశ పరీక్ష -2025 ఇయర్ కు రాసే అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నట్లు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. వి. కృష్ణారావు తెలిపారు. ఈ పాలిటెక్నిక్ కళాశాల పాలీసెట్ కోచింగ్ కోఆర్డినేటర్ వేణు, సారంగపాణి, (శాఖ అధికారులు) మరియు సైదా నాయక్ (ఇంగ్లీష్ లెక్చరర్), స్వామి (కార్యాలయ సూపరిండెంట్) వారిని సంప్రదించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు 9912342075, 9705929573, లేదా 9951376362 ఆసక్తిగల విద్యార్థులు ఈ నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-

తిరుమలగిరి మండలం సిద్ది సముద్రం తండ గ్రామ పంచాయతీ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దారావత్ కాంతమ్మ - హట్టి నాయక్ కూతురు సమత - రాజు కుమార్ రిసెప్షన్ కు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మాజీ జెడ్పిటిసి కడియం పరమేశ్వర్, నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, వార్డు ఇన్చార్జి గుగులోతు వీరు నాయక్, మాజీ ఎంపిటిసి అబ్బాస్, పత్తేపురం సుధాకర్, యువజన నాయకులు రాకేష్, రషీద్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

అక్షిత ప్రతినిధి:-

సూర్యాపేట జిల్లా చింతలపాలెం గ్రామంలో సోమవారం రోజున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది .చింతలపాలెం గ్రామానికి చెందినటువంటి గంధం వెంకటరామ్మ ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో కాలు ఆపరేషన్ కు రెండు లక్షల పైనే వెచ్చించడం జరిగిందని తెలిపారు. గ్రామ పెద్దలు ఈ విషయాన్ని ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకుపోవటం జరిగింది. వెంటనే స్పందించిన మంత్రి చెక్కును రిలీజ్ చేపించడం జరిగింది .తమకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 60 వేల రూపాయలు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చింతలపాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొండపాటి వెంకటరెడ్డి,శివగంగా లిఫ్ట్ చేర్మెన్ గుడిసె వెంకట్ రెడ్డి,వీరంరెడ్డి నరేందర్ రెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి చింత్రాల రవి,చింత్రాల రాజు ,చింతల చెరువు కొండ,గంధం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# అప్పు పుట్టట్లే!

రాజకీయ ఉచ్చులో సమిధలు కావద్దు

సమరం కాదు..

సంయమనం కావాలి

మీకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం

కలిసి పనిచేస్తేనే తెలంగాణ బలపడుతుంది

ఉద్యోగ సంఘాల సమ్మె ప్రకటనలపై సిఎం రేవంత్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఖజానా అంతంతమాత్రంగానే ఉన్నా..ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని, అందుకు ఉద్యోగులు సమరం చేస్తారా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి. ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా.. సమస్య ఉంటే చర్చించుకుందాని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దన్నారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని రేవంత్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయాం లో సమయానికి జీతాలు రాకున్న నోరు విప్పలేదు.. ఇప్పుడు వాళ్ల అడగకముందే జీతాలు ఇస్తోన్న సమరం చేస్తామంటున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని కొన్ని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని.. రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దని సూచించారు. రాష్ట్రం పూర్తిగా దివాలా తీసిన స్థితిలో ఉందని.. ఒక్కరూపాయి కూడా అప్పు పుట్టడం లేదని.. బ్యాంకులకు వెళితే దొంగలను చూసినట్లు- చూస్తున్నారని అన్నారు. అణాపైసా చిక్కడం లేదని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని చెప్పినా ఎవరూ నమ్మడం లేదన్నారు. కనీసం గ్రామాల్లో రోడ్లు వేయాలనే పరిస్థితి నెలకొందని.. స్వీయ నియంత్రణ మాత్రమే దీనికి పరిష్కారమని తెలిపారు. సరిహద్దుల్లో సైనికుల్లా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి కాబట్టే.. తెలంగాణ రాష్ట్రం ప్రపంచస్థాయి పెట్టు-బడులను ఆకర్షించగలుగుతోందన్నారు. విధినిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటు-ంబాలకు భరోసా ఇస్తున్నామని చెప్పారు. విధినిర్వహణలో మరణించిన ఐపీఎస్‌ల కుటుంబాలకు రూ.2 కోట్లు-, అదనపు ఎస్పీ, ఎస్పీ కుటుంబాలకు రూ. కోటిన్నర ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. నేరం జరగకుండా నియంత్రించే బాధ్యత పోలీసులపై ఉందని చెప్పారు.

# పటిష్ట భద్రతతో అందాల భామల పోటీలు

ఎక్కడా లోపం రాకుండా పటిష్ట ఏర్పాట్లు

మే 10 నుంచి 31 వరకు పోటీలపై ప్రత్యేక చర్యలు

చారిత్రక ప్రాంతాల్లో పర్యటించే వారికి సదుపాయాలు

అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి ఆతిథ్యమివ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ప్రపంచస్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు- చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ 2025 వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అన్నారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3000 మంది మీడియా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. వివిధ దేశాల నుంచి పోటీలకు వచ్చే వారిని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలని, పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, అధికారులు అంతా సమర్థంగా తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, డీజీపీ జితేందర్, సిటీ- పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మే 10 నుంచి 31వ తేదీ వరకు వరుసగా జరిగే కార్యక్రమాల షెడ్యూలుకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు- చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ ప్రారంభోత్సవం నుంచి 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని చార్మినార్, లాడ్ బజార్‌తో పాటు- తెలంగాణ తల్లి, సెక్రెటేరియట్ తోపాటు- రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించనున్న నేపథ్యంలో అవసరమైన రవాణా, వసతులు కల్పించాలన్నారు. అక్కడ భద్రత కట్టు-దిట్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనుకోని అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ ప్రణాళికలను అధికారులు రూపొందించుకోవాలని ఆదేశించారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు- చేయాలన్నారు. హైదరాబాద్ లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా తగిన ముందస్తు ఏర్పాట్లు- చేసుకోవాలని, ఈదురు గాలులు, వర్షాలు వచ్చినా గ్రేటర్ సిటీ- పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసీతో పాటు- హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మిస్ వరల్డ్ కు వచ్చే విదేశీ అతిథులు బస చేసే హోటళ్లతో పాటు- గచ్చిబౌలి స్టేడియం, చార్మినార్, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రెటేరియట్ పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు- వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరఫున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు- చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హోర్డింగ్ లతో పాటు- సిటీ-లోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలని అన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com









# 'వార్ 2' కోసం నిర్మాతల వార్?

సినిమా పానిండియా రంగు పూసుకున్న తర్వాత.. సౌత్ సినిమాలకు నార్త్‌లో డిమాండ్ బాగా పెరిగిపోయింది. అయితే.. నార్త్ సినిమాలకు మాత్రం సౌత్‌లో అనుకున్నంత గిరాకీ లేనిమాట వాస్తవం. ఈ విషయంలో బాలీవుడ్ కాస్త అసహనంగానే ఉంది. అయితే.. యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ప్రస్టేజియస్ ప్రాజెక్ట్ 'వార్ 2' విషయంలో మాత్రం సౌత్‌లో కూడా మంచి బజ్ ఉంది. కారణం 'ఎన్టీఆర్'.ఈ సినిమాలో తారక్ పాత్ర హృతిక్ రోషన్ పాత్రకు ధీటుగా ఉంటుందని, ఆయనపై ప్రత్యేకంగా పాటలు, డ్యాన్సులు కూడా ఉంటాయని, భారీ పోరాట సన్నివేశాలను కూడా తారక్‌పై తీశారని, ఇందులో తారక్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపిస్తారని.. ఇలా రకరకాల వార్తలు మీడియా సర్కిల్స్‌లో వినిపించడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో 'వార్ 2'పై అంచనాలు అంబరాన్ని తాకాయి. దాంతో ఈ సినిమా తెలుగు హక్కుల కోసం ప్రముఖ నిర్మాతలు పోటీ పడుతున్నట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా టాలీవుడ్‌లో మంచి ఫామ్‌లో ఉన్న ఇద్దరు అగ్ర నిర్మాతలు ఈ సినిమా హక్కుల కోసం ప్రయత్నిస్తున్నారట. 'వార్ 2' తెలుగు హక్కులు 120కోట్ల మేరకు పలికే అవకాశం ఉందని సమాచారం. గతంలో ప్రభాస్ 'ఆదిపురుష్' సినిమాను కూడా 120కోట్లకు విక్రయించిన విషయం తెలిసిందే.

# నా మాటల్ని అపార్థం చేసుకున్నారు!

## 'రెట్రో' వ్యాఖ్యలపై విజయ్ వివరణ



ఇటీవల జరిగిన 'రెట్రో' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో తాను చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు అగ్ర నటుడు విజయ్ దేవరకొండ. పహల్గాం దాడిని ఖండిస్తూ ఆయన మాట్లాడిన మాటల్లో 'ట్రైబ్' అనే పదం వాడటం వివాదానికి దారితీసింది. తన మాటల వెనకున్న ఉద్దేశ్యాన్ని కొందరు అపార్థం చేసుకున్నారని, ఏ వర్గాన్నీ ,తెగనూ కించపరచడం తన అభిమతం కాదని విజయ్ దేవరకొండ తెలిపారు. 'చారిత్రక, నిఘంటువు అర్థంలోనే నేను ఆ పదాన్ని ఉపయోగించాను. నాగరికత తొలినాళ్లలో మనమందరం తెగలుగా, విభిన్న జాతులుగా ఉన్నామనే అర్థంలో నేను 'ట్రైబ్స్' అనే పదాన్ని వాడాను. అంతేకానీ ఇప్పుడున్న షెడ్యూల్ ట్రైబ్స్‌ను ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదు. నేను షెడ్యూల్ ట్రైబ్స్ వారిని ఎంతగానో గౌరవిస్తాను. ప్రేమిస్తాను. మన సమాజ పురోభివృద్ధిలో వారు ముఖ్య భాగమని భావిస్తాను. దేశ ప్రజలంతా కలిసికట్టుగా ముందుకు సాగాలి. ఐక్యంగా ఉండాలని మాట్లాడాను. నేను ఏ సమూహంపైన ఉద్దేశ్యపూర్వకంగా వివక్ష చూపలేదు. వారందరూ నా కుటుంబ సభ్యులు, సోదరులు. నా మాటలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నా. శాంతి, పురోభివృద్ధి, ఐక్యత కోసం నా సినిమా మీడియాను ఉపయోగిస్తాను' విజయ్ అన్నారు.

# బుజ్జి కన్నా అని పిలిచారు!

తమిళ చిత్రం 'లవ్‌టుడే' ద్వారా తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువైంది కథానాయిక ఇవానా. 'సింగిల్' చిత్రంతో ఈ భామ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నది. శ్రీవిష్ణు హీరోగా కార్తీక్‌రాజు దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమా ఈ నెల 9న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శనివారం ఇవానా విలేకరులతో ముచ్చటించింది. గీతా ఆర్ట్స్ వంటి పేరొందిన సంస్థ ద్వారా తెలుగు తెరకు పరిచయం కావడం ఆనందంగా ఉందని చెప్పింది. ఈ సినిమాలో తాను డ్యాన్సర్ హరిణి పాత్రలో కనిపిస్తానని, అందరితో సరదాగా ఉంటూ కుటుంబం కోసం, తను ప్రేమించిన వారికోసం ఏం చేయడానికైనా సిద్ధపడే అమ్మాయిగా తన క్యారెక్టర్ భిన్న పార్శ్వాల్లో సాగుతుందని తెలిపింది. 'ఫుల్‌లెంగ్త్ ఫన్ మూవీ ఇది. ఫ్యామిలీతో హాయిగా ఎంజాయ్ చేసేలా ఉంటుంది. తెలుగు చాలా బ్యూటీఫుల్ లాంగ్వేజ్. ఈ సినిమా కోసం తెలుగు నేర్చుకోవడానికి ప్రయత్నించా. శ్రీవిష్ణు చాలా సహాయం చేశారు' అని ఇవానా చెప్పింది. ఈ సినిమా ప్రెస్‌మీట్ సందర్భంలో అక్కడికొచ్చిన అభిమానులు 'లవ్‌టుడే'లో తన క్యారెక్టర్ నేమ్ అయిన బుజ్జి పేరుతో 'బుజ్జి కన్నా' అని పిలవడం ఆనందాన్నిచ్చిందని, పాత్ర పేరును గుర్తుపెట్టుకొని పిలవడానికి మించిన ఆనందం ఓ నటికి మరొకటి ఉండదని తెలిపింది.



# 'పెద్ది'తో ఆటపాట?

సక్సెస్, ఫెయిల్యూర్స్‌తో సంబంధం లేకుండా యువతలో తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది శ్రీలీల. ఈ అచ్చ తెలుగందానికి సరైన హిట్ పడితే చూడాలన్నది అభిమానుల కోరిక. ఇటీవల విడుదలైన 'రాబిన్‌హుడ్' సినిమా సైతం శ్రీలీలకు నిరాశే మిగిల్చింది. అయినా అవకాశాల్ని అందిపుచ్చుకునే విషయంలో తగ్గేదేలే అంటున్నదీ అమ్మడు. ప్రస్తుతం ఈ సొగసరి నాలుగు భారీ చిత్రాల్లో నటిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'లో ఈ భామ రామ్‌చరణ్ సరసన ప్రత్యేకగీతంలో నర్తించనున్నదని తెలిసింది. దర్శకుడు బుచ్చిబాబు సానా రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్‌గ్లింప్స్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. ఈ సినిమాలో ఐటెంసాంగ్ కోసం చిత్ర బృందం శ్రీలీలను సంప్రదించినట్లు వార్తలొస్తున్నాయి. అయితే ఆమె నుంచి ఇంకా అంగీకారం రావాల్సి ఉందని చెబుతున్నారు. 'పుష్ప-2' చిత్రంలో 'కిస్సిక్..' అంటూ శ్రీలీల చేసిన స్పెషల్‌సాంగ్ చాలా పాపులర్ అయింది. ముఖ్యంగా మాస్‌ను బాగా ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలో 'పెద్ది' చిత్రంలో ఐటెంసాంగ్ వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం శ్రీలీల తెలుగులో మాస్ జాతర, లెనిన్, హిందీలో ఆషికీ-3, తమిళంలో పరాశక్తి చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.





# దిల్‌రాజు లార్వెన్ ఏఐ సంస్థ ప్రారంభం

ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ప్రాడక్ట్ కంపెనీ లార్వెన్ ఏఐ స్టూడియో శనివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. క్వాంటమ్ ఏఐ గ్లోబల్ సంస్థతో కలిసి ఆయన ఈ సంస్థకు శ్రీకారం చుట్టారు. ఈ వేడుకకు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కంపెనీ లోగోను అగ్ర నిర్మాత అల్లు అరవింద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ 'రెండు సంవత్సరాల క్రితం నాకు ఈ ఐడియా వచ్చింది. భవిష్యత్తులో ఏఐ అన్ని రంగాలను ప్రభావితం చేయబోతున్నది. స్క్రిప్ట్, ప్రీప్రొడక్షన్, షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ ఇలా సినిమాకు సంబంధించిన అన్ని ప్రక్రియలను సులభతరం చేసేలా టూల్స్‌ని రూపొందించాం. ఈ ప్రాజెక్ట్ విషయంలో అనేక మంది దర్శకులతో చర్చించి సలహాలను తీసుకున్నాం. ఈ ఏఐ టూల్స్ స్క్రిప్ట్ దశలోనే సినిమాను ప్రీవిజువలైజ్ చేస్తాయి. ఈ టెక్నాలజీ వల్ల సక్సెస్ శాతాన్ని పెంచుకునే వీలుంటుందని భావిస్తున్నా. అలాగే ఫిల్మ్ మేకింగ్‌లో సమయాన్ని, డబ్బుని ఆదా చేయడానికి కూడా ఉపయోగించుకోవచ్చు. కొత్త దర్శకుల సృజనాత్మకతను పెంపొందించడానికి ఈ టూల్స్ ఎంతగానో దోహదం చేస్తాయి.

# నీటి సమస్యపై జలమండలి అధికారికి వినతి పత్రం ..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..



శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలోని నీటి సమస్యలపై ఆ కాలనీ అధ్యక్షులు విజయ్ కృష్ణ ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ కు వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేశారు అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కృష్ణ మాట్లాడుతూ కాలనీలోని నీటి సమస్య ఎక్కువగా ఉందని లో ప్రెజర్ వాటర్ సప్లై అవుతుందని ఎండాకాలం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ఈ సమస్యపై వాటర్ వర్క్స్ అధికారులు సానుకూలంగా స్పందించారని 15 రోజుల్లో కాలనీలోని నీటి సమస్యను తీరుస్తామని అధికారులు హామీ ఇవ్వడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో కాలనీ జనరల్ సెక్రటరీ మధు ముదిరాజ్ సెక్రటరీ శ్రీకాంత్ గౌడ్ ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్ ఆర్గనైజర్ సెక్రెటరీ విశ్వేశ్వర రావు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి

మునుగోడు,అక్షిత ప్రతినిధి:



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఈరోజు మునుగోడు మండలం మునుగోడు గ్రామంలో కూలీల ఉద్దేశించి ప్రసంగిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుగూరి నరసింహ ఇదేనా పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేక ఉపాధి హామీ కూలీలు నానా అవస్థలు పడుతున్నారు పని ప్రదేశాలలో మంచినీరు టెంట్ సౌకర్యం ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్టు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఉపాధి హామీ కూలీలకు పారా గడ్డపార తట్ట ఆ పనిముట్లు ఇవ్వాలని అదేవిధంగా పని దినాలు 200 రోజులు కల్పించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజువారి వేతనము 700 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు పని ప్రదేశాలలో ఫొటోస్ స్కానింగ్ విధానాన్ని ఎత్తివేయాలని నాలుగు నెలలుగా ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు రావడంలేదని వారి పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా కూలీల కూడా పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎండి జాన్మియా మునుగోడు మండల నాయకులు రేవల్లి అంజయ్య,దుబ్బా వెంకన్న, కురుమూర్తి సైదమ్మ ,దుబ్బ భాగ్యమ్మ ,పారిజాతమ్మ ,చాపల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షను రద్దు చేయాలి



మిర్యాలగూడ, మే 5 అక్షిత ప్రతినిధి :

విద్యార్థులను ఇబ్బంది పెట్టిన నీట్ పరీక్షను రద్దు చేయాలని స్థానిక సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు సమర్పించిన వినతిపత్రంలో ఎఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుక్ కోరారు. నీట్ పరీక్ష నిర్వహించిన ఎన్టిఎ డైరెక్టర్ ప్రదీప్ సింగ్ అఖోలాను సస్పెండ్ చేయాలని కోరారు. గతంలో నీట్ పరీక్షలో జరిగిన స్కాం అనేక కేసులు నమోదు చేశారన్న కోపంతో ఈ సంవత్సరం భౌతికశాస్త్రం, బయాలజీ, కెమిస్ట్రీలో మోడరైట్, ఎన్సీఈఆర్టీకి సంబంధం లేకుండా ఉపాధ్యాయులు కీ పేపర్ ఆన్సర్ చేయడానికి చాలా ప్రయత్నించిన ఉపాధ్యాయులకే ఐదు ఆరు గంటల సమయం పడుతుంది అంటే వెళ్లిన 25 లక్షల విద్యార్థుల పరిస్థితి ఏందో ఒకసారి కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకొని మళ్లీ నీట్ పరీక్షను నిర్వహించాలని వినతిపత్రం కోరామని తెలిపారు. కార్యక్రమంలో రాంబాబు వెంకటరత్నం మస్తాన్ పాల్గొన్నారు.

# శాన్ ఫ్రాన్సిస్కో లో ట్రంప్ విధానాలకు నిరసన ప్రదర్శనలో మిర్యాలగూడ వాసులు

మిర్యాలగూడ మే 5 అక్షిత ప్రతినిధి :

అమెరికా సంయుక్త రాష్ట్రం లోని శాన్ ఫ్రాన్సిస్కో లో జరిగిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల వ్యతిరేకంగా, పాలస్తీనాకు సానుభూతిగా జరిగిన నిరసన ప్రదర్శనలో మిర్యాలగూడ వాసులు పాల్గొన్నారు. మిర్యాలగూడకు చెందిన భారత్ బచావో ఆందోళన్ జిల్లా అధ్యక్షులు ఉదయ, సభ్యులు పి.అజయ్ కుమార్, నీలు, విశాల్ లు ప్ల కార్డులు చేత పట్టి ప్రదర్శనలో పాల్గొన్నారు. మృత్యువుకు నిధులు ఆపు అమెరికా, ఫాసిస్టు శక్తులను ఎదుర్కోవాలి, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని, గాజా పై దాడులు ఆపాలని, నిరంకుశ విధానాలు ఆపాలని ప్ల కార్డులు ప్రదర్శించారు.



# అంబర్‌పేట, బిహెచ్ఇఎల్ ఫ్లై ఓవర్లకు మోక్షం

## ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులు పదినెల్లో పూర్తి

## భూసేకరణను త్వరగా పూర్తి చేయాలని సూచన

## ప్రారంభించిన కేంద్రమంత్రి నితిని గడ్కరీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి..

హైదరాబాద్‌లో అంబర్‌పేట ఫ్లై ఓవరు అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేట, బీహెచ్ఈఎల్ కూడలిలో నిర్మించిన పైవంతెనలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించారు. రోడ్ల నిర్మాణం కోసం పెండింగ్‌లో ఉన్న భూసేకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ దీనిని లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అందరికీ నమస్కారం, బాగున్నారా..? అంటూ తెలుగులో మాట్లాడడం మొదలు పెట్టిన ఆయన అనేక అభివృద్ధి అంశాలపై స్పందించారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు సరిగా సాగడంలేదని గడ్కరీ పేర్కొన్నారు. ఈ పనుల్లో తలెత్తిన సమస్యకు పరిష్కారం కనుగొన్నామని, వేగంగా పూర్తి చేయడంకోసం కొత్త కాంట్రాక్టర్‌ను నియమించామని తెలిపారు. వచ్చే పది నెలల్లో ఫ్లై ఓవర్‌ను పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ భూసేకరణ వేగంగా పూర్తి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఐటీ-, ఫార్మా రంగాల్లో అగ్రస్థానంలో ఉందని.. ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు ఇది కేంద్ర బిందువైందని గడ్కరీ అభిప్రాయపడ్డారు. దేశంలోని అనేక నగరాల నుంచి ప్రజలు హైదరాబాద్‌ను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌ను ప్రధాన నగరాలతో కలిపేలా జాతీయ రహదారుల అభివృద్ధి జరిగిందని వివరించారు. ఇండోర్-హైదరాబాద్ కారిడార్ తెలంగాణలో పూర్తయ్యిందని, మహారాష్ట్రలో కూడా పనులు త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ కారిడార్‌తో 20 గంటల ప్రయాణం 10 గంటల్లో పూర్తి అవుతుందని చెప్పారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హైదరాబాద్-విజయవాడ 4 లేన్ రోడ్డు ని 6 లేన్ రోడ్డుగా మారుస్తామని చెప్పారు. నాగ్‌పూర్‌లో అందుబాటులోకి తీసుకువచ్చిన డబుల్ డెక్కర్ ఎయిర్ బస్ ను హైదరాబాద్ రింగ్ రోడ్డుపై ప్రయోగాత్మకంగా పరిశీలన చేయాలని రాష్ట్ర మంత్రులను కోరారు. ఈ బస్సులో ఎయిర్ హోస్టెస్ లాగా బస్ హోస్టెస్ కూడా ఉంటారని, సాధారణ బస్సుల కంటే 3 శాతం ఛార్జి తక్కువగా ఉంటుందని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని.. డీజిల్, పెట్రోల్ వాహనాలపై ఆధారం తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతులు వ్యవసాయంలో కూడా పర్యావరణహిత వాహనాలు ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్క స్మార్ట్ నగరాలతో దేశ అభివృద్ధి సాధ్యం కాదని, స్మార్ట్ గ్రామాలు అవసరం అని గడ్కరీ తెలిపారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. హైదరాబాద్‌లో ఐటీతోపాటు ఫార్మా రంగం కూడా పెద్దదే. దేశంలోని ఎన్నో నగరాల నుంచి హైదరాబాద్‌కు వస్తుంటారు. అన్ని ప్రధాన నగరాలను హైదరాబాద్‌కు కనెక్ట్ చేసేలా జాతీయ రహదారులు అభివృద్ధి చేశాం. తెలంగాణ అభివృద్ధికి మోదీ నేతృత్వంలో మేమంతా కట్టు-బడి ఉన్నాం. ఇండోర్- హైదరాబాద్ కారిడార్ తెలంగాణ పనులు పూర్తి చేశాం. మహారాష్ట్రలో కూడా పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం. ఈ కారిడార్ పూర్తయితే 20 గంటల ప్రయాణం 10 గంటల్లోనే చేయొచ్చు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్ - విజయవాడ 4 లైన్ల రోడ్డును 6 లైన్లుగా మారుస్తాం. అంబర్‌పేట పైవంతెనను రూ.145 కోట్లతో, నాలుగు వరుసల్లో సుమారు 1.5 కి.మీ మేర నిర్మించగా.. చందానగర్ నుంచి బీహెచ్ఈఎల్ మీదుగా రామచంద్రాపురం వరకు రూ.176 కోట్లతో 1.6కి.మీ మేర బీహెచ్ఈఎల్ వంతెనను నిర్మించారు. నితిన్ గడ్కరీ కృషి వల్ల ఏ గ్రామానికి వెళ్లినా జాతీయ రహదారులు కనిపిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఫలితంగా రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గాయన్నారు. అమెరికాను తలదన్నేలా భారత్‌లో జాతీయ రహదారులు ఉన్నాయి. నితిన్ గడ్కరీ దగ్గరకు ఏ పార్టీ ఎంపీ వెళ్లి అడిగినా కాదనకుండా ఇస్తారు. ఆయన్ను ఫ్లై ఓవర్ల మంత్రి అని కూడా పిలుస్తుంటారు. అంబర్‌పేట ÷-లఫ్లైఓవర్ ప్రారంభించుకున్నప్పటికీ సర్వీస్ రోడ్డు అసంపూర్తిగానే ఉంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తి కాకపోవడంతో సర్వీస్ రోడ్డు పూర్తి కాలేదు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఆయా ప్రాంతాల్లో భూసేకరణ పూర్తి చేయాలి' అని అన్నారు. నో అనే మాట గడ్కరీ నోటి నుంచి రాదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఉప్పల్, కొంపల్లి కారిడార్‌లు వేగవంతం చేయాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, కరీంనగర్ హైవేను జాతీయ రహదారిగా ప్రకటించాలని కోరారు. ఇదిలావుంటే అంబర్‌పేట పైవంతెన ప్రారంభోత్సవ సమయంలో ఉద్రిక్తత చోటు- చేసుకుంది. కాంగ్రెస్, భాజపా శ్రేణుల మధ్య తోపులాట చోటు- చేసుకుంది. భాజపా నాయకులు మోదీ..మోదీ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకులు పోటీగా నినాదాలు అందుకున్నారు. గడ్కరీ కాన్వాయ్‌ను కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారు. ఆందోళనకు దిగిన కాంగ్రెస్ నేతలను పోలీసులు చెదరగొట్టారు.

# పరమేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుట్టల ప్రసన్నకు సన్మానం



అక్షిత న్యూస్, వేములపల్లి :

వేములపల్లి మండల కేంద్రానికి చెందిన పుట్టల పరమేష్ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం పరమేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శెట్టిపాలెం సమీపంలోని మిరియం అనాథ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో 600 మార్కులకు గాను 564 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని పుట్టల ప్రసన్న ను పరమేశ్వర ఫౌండేషన్ చైర్మన్,మండల కాంగ్రెస్ కమిటీ ఎస్సి సెల్ అధ్యక్షుడు పుట్టల-కొమ్ము శ్రీనివాస్ శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయినప్పటికి నాయన మ్మ చెంతన ఉంటూ పట్టుదల తో చదివి మెరుగైన ఫలితాలు సాధించడం అభినందనీయ మన్నారు. మండల పరిధిలో పేద విద్యార్థులకు పరమేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవసరమైన సహాయ సహకారం అందించేందుకు ముందుంటనన్నారు. ఈ కార్యక్రమంలో అమరారపు తిరుమలేష్, పాల్వాయి సుందర్, పందిరి రవి, పుట్టల మైసయ్య, పుట్టల దినేష్, పుట్టల వెంకన్న, నూకపంగ రమేష్, పుట్టల సైదులు,కోట సుందర్, దైద వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా బ్రహ్మంబాబు పెండ్లి వేడుకలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



కన్నుల పండువగా బ్రహ్మం బాబు పెండ్లి వేడుకలు జరిగాయి. మిషన్ భగీరథ ఈఈగా క్వాలిటీ కంట్రోల్, వరంగల్ నందు విధులు నిర్వర్తిస్తున్న కన్నెకంటి బ్రహ్మంబాబు దంపతుల 32 వ పెండ్లి రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. అక్షిత తెలుగు జాతీయ దిన పత్రిక చీఫ్ ఎడిటర్ దాస్ యం కేక్ తినిపించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.





# ఘనంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ 56 వ జన్మదిన వేడుకలు







## శుభాకాంక్షలు తెలిపిన మాడ్గులపల్లి మండల నాయకులు


## అమనగల్లు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

అక్షిత న్యూస్ మాడ్గులపల్లి/వేములపల్లి:

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి 56వ జన్మ దిన వేడుకలను మాడ్గులపల్లి, వేములపల్లి మండలాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు,జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మునుగోటి యాదయ్య తోపుచర్ల గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మంగ యాదయ్య , సంకలమద్ది మధుసూధన్ రెడ్డి, వల్లపుదాసు వేణు తదితరులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమనగల్లుగ్రామంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో వేములపల్లి మండలంఆమనగల్లు గ్రామం లోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ-ప్రవీణ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటినరీ బాప్టిస్ట్ చర్చి లో సంఘ కాపరి ఎర్కచర్ల సమూయేలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సంఘ పెద్దలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్ లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా సబ్బండా వర్గాల సంక్షేమాన్ని కోరే జననేత కుల మతాలకు అతీతంగా ప్రజాసేవే తన లక్ష్యంగాపనిచేస్తున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఇలాంటి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోని ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా దేవుడు దీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చి పాస్టర్ యర్కచర్ల సమూయేలు,మెరుగు దావీదు,ఎర్కచర్ల ప్రేమ్ సాగర్, వల్లంపట్ల బిక్షం, వల్లంపట్ల శ్యామ్సన్,వల్లంపట్ల అబ్రహం, చిట్యాల బిక్షం,వల్లంపట్ల చిన్న ప్రవీణ్, యర్కచర్ల శ్యామ్ సన్, వల్లంపట్ల ప్రేమ్ కుమార్, యర్కచర్ల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## సమ్మెలోకి అంగన్ వాడిలు



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 6 మే 2025 | పేజీలు : 8


# విస్తరణతో అభివృద్ధికి బాటలు

**రహదారుల అనుసంధానానికి మరిన్ని నిధుల మంజూరుకు కృషి**

**కేంద్ర రహదారుల రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి**






వార్త 2లో



## భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

వార్త 8లో



## అర్హత లేని వారికే ఇందిరమ్మ ఇల్లు

వార్త 8లో

## కాల్వల్లో చెత్త వేయొద్దు




వార్త 8లో

## అనర్హులకు ఇళ్ళ ఇస్తే చర్యలు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



వార్త 3లో




## కె.శంకర్ నాయక్‌కు ఘన సత్కారం

వార్త 8లో

# విస్తరణతో అభివృద్ధికి బాటలు

## రహదారుల అనుసంధానానికి మరిన్ని నిధుల మంజూరుకు కృషి కేంద్ర రహదారుల రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి






**కుమరంబీమ్, అక్షిత ప్రతినిధి :**

జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధి బాటలు వేయడం జరుగుతుందని, రహదారుల అనుసంధానానికి మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని కేంద్ర రహదారుల రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్ నగర్ ఎక్స్ రోడ్డు వద్ద మంచిర్యాల నుండి ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు వరకు 3 వేల 900 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 4 వరుసల జాతీయ రహదారిని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఆదిలాబాద్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గొడం నగేష్, గడ్డం వంశీకృష్ణ, ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్, ఆదిలాబాద్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల శాసనసభ్యులు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, పాయల శంకర్, వెడ్మ బొజ్జు, రామారావు పటేల్, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జాతీయ రహదారుల శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారుల శాఖ మంత్రి మాట్లాడుతూ జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు పడతాయని, రహదారుల అనుసంధానానికి మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆర్థికంగా, సామాజికంగా కొంత వెనుకబడి ఉందని, ఈ ప్రాంతంలో జాతీయ రహదారుల ఏర్పాటుతో పరిశ్రమలు రావడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. జాతీయ రహదారుల అనుసంధానం ద్వారా పారిశ్రామిక అభివృద్ధి, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రయాణ సమయం ఆదా, వాహనాల క్షేమం, తక్కువ సమయంలో సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలోని 32 జిల్లాల కేంద్రాల నుండి రాష్ట్ర రాజధానికి జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తున్నామని, వచ్చే 3 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. సమృద్ధిగా నీరు, విద్యుత్ సౌకర్యం, రవాణా సదుపాయం, సరైన సమాచార వ్యవస్థ ఉన్నట్లయితే ఆ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారం ద్వారా ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, జాతీయ రహదారుల నిర్మాణంలో అవసరమైన మట్టిని చెరువులు, సాగునీటి ప్రాజెక్టుల నుండి ఉచితంగా తీసుకోవడం ద్వారా ఆయా ప్రాంతాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. 4 వరుసల రహదారిని 6 వరుసల రహదారిగా విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మంచిర్యాల- తెలంగాణ/మహారాష్ట్ర సరిహద్దు వరకు జాతీయ రహదారి 363 లో 94.6 కిలోమీటర్ల పొడవుతో 3 వేల 526 కోట్ల రూపాయల వ్యయంతో 4 వరుసల రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని, నిర్మల్- ఖానాపూర్ సెక్షన్ లో జాతీయ రహదారి 61 లో 17.79 కిలోమీటర్ల పొడవుతో 127 కోట్ల రూపాయల వ్యయంతో 2 వరుసల పేవ్డ్ షోల్డర్ తో రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. నాగపూర్ - హైదరాబాద్ సెక్షన్ లో జాతీయ రహదారి 44 లో 1 కిలోమీటర్ పొడవుతో 29 కోట్ల రూపాయల వ్యయంతో అండర్ పాస్ నిర్మాణం, 2 కిలోమీటర్ల పొడవుతో 18 కోట్ల రూపాయల వ్యయంతో సర్వీసు రోడ్లు, జంక్షన్లు అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో



ప్రాజెక్టులు, రైల్వే, ఎరువుల కర్మాగారం, కాజీపేటలో రైల్వే కోచ్ల తయారీ, పసుపు బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి నితిన్ గట్కరి సహకారంతో రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయడం జరిగిందని, పెండింగ్ లో ఉన్న అటవీ శాఖ అనుమతులు పొందిన తర్వాత రహదారుల విస్తరణకు మరిన్ని చర్యలు తీసుకుంటామని, ఆ దిశగా కేంద్రమంత్రి దృష్టి సారించి త్వరగా అనుమతులు లభించే విధంగా సహకరించాలని కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కొంత వెనుకబడి ఉందని, జిల్లాలో ఎక్కువగా అటవీ ప్రాంతాలలో నివసిస్తున్నారని తెలిపారు. ఈ గ్రామాలలో అటవీశాఖ అనుమతులు లేకపోవడంతో రహదారుల నిర్మాణం పనులు పెండింగ్ లో ఉన్నాయని, అనుమతుల ప్రక్రియ త్వరగా పూర్తిచేసి రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాలను కలుపుతూ రహదారుల నిర్మాణం చేపట్టడం ద్వారా గ్రామాల అభివృద్ధికి బాటలు పడతాయని అన్నారు.ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ఆదిలాబాద్ నుండి ఉట్నూర్, ఆసిఫాబాద్ మీదుగా గచ్చిరోలి జిల్లా అల్లాపెల్లి వరకు జాతీయ రహదారి నిర్మాణం చేసి అనుసంధానం చేయడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పెండింగ్ పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సిర్పూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ మంచిర్యాల నుండి వాంకిడి మండలం సరిహద్దు వరకు జాతీయ రహదారి నిర్మించడం ద్వారా నగర్ నుండి మంచిర్యాల, జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు చాలా సౌకర్యంగా ఉంటుందని, ప్రయాణంలో సమయం ఆదా అవుతుందని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మించాలని, తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణం పనులలో కొంత పని మిగిలి ఉందని, గ్రామాల సర్వీస్ రోడ్లను త్వరగా పూర్తిచేయాలని కోరారు. ఆసిఫాబాద్ నుండి ఉట్నూర్ వరకు గల రోడ్డును జాతీయ రహదారిగా ప్రకటించాలని కోరారు. అంతకుముందు హెలికాప్టర్ ద్వారా హెలిపాడ్ కు చేరుకున్న కేంద్రమంత్రికి రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, అధికారులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ పి. డివి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, ఆసిఫాబాద్ ఎ.ఎస్.పి. చిత్తరంజన్, కాగజ్ నగర్ డివిజన్ అటవీ అధికారి సుశాంత్ బొగాడే, జాతీయ రహదారుల సంస్థ అధికారులు శివశంకర్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అనర్హులకు ఇళ్ళు ఇస్తే చర్యలు





## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు . ఇందిరమ్మ ఇండ్లలో అనర్హులు రాకుండా మండల ప్రత్యేక అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు . జాబితాలో ఒక్క శాతం అనర్హులు ఉండరాదని, ఒకవేళ ఉన్నట్లయితే ఎమ్ ఎస్ ఓ (మండల స్పెషల్ ఆఫీసర్) దే పూర్తి బాధ్యత అని అన్నారు. ఎలాంటి అధికారిక, రాజకీయ వత్తిడులకు లోను కాకుండా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని, రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు ఇవ్వడం ఒక గొప్ప విషయమని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్దనుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఇది వరకు వివిధ కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సహాయం పొందిన వారికి తిరిగి రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆర్థిక సాయం పొందేందుకు అర్హత ఉండదని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాస పథకం లక్ష్యాన్ని పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ వారాంతానికి నాగార్జునసాగర్ నియోజకవర్గానికి సంబంధించిన దర్తి ఆబా యోజన పథకం ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో పంపించాలని ఆదేశించారు. ఈ నెల 12న ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే పోటీదారులు నాగార్జునసాగర్ సమీపంలో ఉన్న బుద్ధవనాన్ని సందర్శిస్తున్న దృష్ట్యా బుద్ధవనం,విజయ విహార్ ల వద్ద శానిటేషన్ , లైటింగ్ ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారిని ఆదేశించారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు వ్యక్తిగతంగా ఆహ్వానం పలకాలని స్థానిక సంస్థల ఇంఛార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్ ను ఆదేశించారు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని పునరుద్ఘాటించారు. ప్రత్యేకించి ఎండలో పని చేసే వారికి సౌకర్యాలను కల్పించడంలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు .పనిచేసే చోట నీడ, తాగునీరు , ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఉంచాలని తెలిపారు. నీట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించినందుకు గాను సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. కాగా సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. ఈ ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ అప్పటీకప్పుడే కొన్ని పరిష్కరించగా, మరికొన్నిటిని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కారానికి పంపించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, నల్గొండ ఇన్చార్జి డిఆర్ఓ ,ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# రాయల జన్మదినం సందర్భంగా నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్లు పండ్లు పంపిణీ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రజాసేవలో అలుపెరగని సేవకుడు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మంగళ రాజేష్ తో పాటు ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ నేలకొండపల్లి మాజీ సర్పంచ్లు మామిడి వెంకన్న రాయపూడి నవీన్ నాయకులు దోసపాటి శేఖర్ రేగూరి హనుమంతరావు నేలకొండపల్లి మాజీ ఉపసర్పంచి లక్కం ఏడుకొండలు అనంతు సత్యనారాయణ గుడిపాటి ముక్కంటి కోడిరెక్కల వినోద్ కాశబోయిన మల్లయ్య పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టికుండ్ల విజయ్ నేలకొండపల్లి యువజన కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ గొలుసు పవన్ మర్రి శివ సోమనబోయిన సాయి నవీన్ చిట్టించెట్టి వెంకటేష్ గుణగుంట్ల కోటేశ్వరరావు బండి కమలాకర్ కడియాల నరేష్ తుమ్మ ధనమూర్తి మన్నె సురేష్ లింగం సత్యసాయి నూకల సురేష్ గట్టుకుంట్ల నాగరాజు పాల్గొన్నారు.



# మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-వివిధ అభివద్ధి పనులకు మంత్రుల శంకుస్థాపన కార్యక్రమాలు**

**-గవర్నమెంట్ హాస్పిటల్, రఘునాధపాలెం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మంత్రుల పర్యటనలో భాగంగా నిర్వహించే ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ రఘునాధపాలెం వద్ద నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ ప్రదేశంను పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాల శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నారని అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో మెడికల్ విద్యార్థుల అవసరాల దృష్టా నూతన వైద్య కళాశాల భవన నిర్మాణం కోసం రఘునాధపాలెం వద్ద భవన నిర్మాణ పనులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని మంత్రులతో శంకుస్థాపనకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సభా స్థలి, సౌండ్ సిస్టం ప్రజలకు సరిపడా కుర్చీలు టెంట్ సభా వేదిక ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో అధికారులు సమస్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. మంత్రులు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారని తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నూతన భవనాలకు శంకుస్థాపన పూర్తిచేసిన తర్వాత కలెక్టరేట్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య లతో కలిసి తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి వెయిటింగ్ హాల్ ల్యాబ్ డయాగ్నొస్టిక్ సెంటర్ దోబీ మిషనరీస్ ఎంపిహెచ్ డబ్ల్యు ట్రైనింగ్ సెంటర్ మెడికల్ కళాశాల బాలుర వసతిగృహం ఎంసిహెచ్ యునాని ఆయుర్వేద వైద్యశాల ఓపి మార్చురీ పక్కనున్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. దవాఖానకు వచ్చే వాహనాల పార్కింగ్ హాస్పిటల్ ప్రధాన గేట్ బయట వాహనాల రద్దీ నియంత్రణ ప్రధాన మార్గం విషయమై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని అన్నారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు సౌకర్యాలు నిర్వహణ గురించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆసుపత్రిలో నిర్వహణ పక్కాగా ఉండాలని తెలిపారు. టూ వీలర్ కార్లు పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులు వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా సూచికలు ప్రదర్శించాలని అన్నారు. టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఎల్ కిరణ్ కుమార్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ రాజేశ్వర రావు సహాయ మున్సిపల్ కమీషనర్ షఫీయుల్లా పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్ వైద్యాధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# భూభారతితో సమస్యలకు చెక్

## కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, మే 05 అక్షిత ప్రతినిధి :**

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయిసూచించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సోమవారం మహబూబ్ నగర్ జిల్లా మూసా పేట్ మండలం చక్రా పూర్ గ్రామం లో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో, తునికిని పల్లి గ్రామం లో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ విజయేందిర బోయి,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తో కలిసి పాల్గొన్నారు.రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మూసా పేట్ మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను మూసా పేట్ మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. ఈ సదస్సులలో, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం పరిశీలించిన కలెక్టర్వ్యవసాయ శాఖ ద్వారా అక్కడే చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.జిల్లాలో నేటి నుంచి ఈ నెలాఖరు వరకు ఈ కార్యక్రమం అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ కలెక్టర్ కు వివరించారు.ఫార్మర్ రిజిస్ట్రీ ఆప్ లో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల వివరాలు డిజిటలైజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి పౌరునికి ఆధార్ సంఖ్య లాగా రైతుకు 14 అంకెల విశిష్ట సంఖ్య కేటాయించడం జరుగుతుందని తెలిపారు.86 గ్రామాల్లో నిర్వహించినట్లు,ప్రతి రోజూ 86 గ్రామాల్లో నెలాఖరు వరకు నిర్వహించి రైతు రిజిస్ట్రీ చేయడం జరుగుతుందని అన్నారు. పెద్ద గ్రామాల్లో 3 రోజులు, చిన్న గ్రామాల్లో 5 రోజులు ఉండి వివరాలు సేకరించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పి.ఎం.కిసాన్,ఇతర పథకాల అమలు కు అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు.






# సదస్సు లను సద్వినియోగం చేసుకోవాలి...!

### ఆధారాలతో దరఖాస్తు సమర్పించండి...!!

### సమస్యల సత్వర పరిష్కారానికి సహకరించండి...!!!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భూభారతి చట్టం అమలు నేపథ్యంలో... సోమవారం రోజు నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెవెన్యూ సదస్సులో భాగంగా... జిల్లాలోని స్టేషన్ ఘన్పూర్ మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన సందర్భంగా..మండలంలోని విశ్వనాథపురం, కొత్తపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి..సదస్సుల నిర్వహణ తీరును పరిశీలించారు.





ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి.. సదరు దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న రెవెన్యూ అధికారులకు సదస్సు ల నిర్వహణ తీరు పైన కలెక్టర్ పలు సూచనలు ఇచ్చారు. దరఖాస్తుదారులు తమ సమస్యలను తెలపడంతోపాటు వాటికి సంబంధించిన ఆధారాలను కూడా దరఖాస్తుతో సమర్పిస్తే.. అట్టి సమస్య లు సత్వరంగా పరిష్కరించేందుకు సులుభమవు తుందన్నారు. అనంతరం.. ఘనపూర్,విశ్వనాథపురం లో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. తేమ శాతం రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. తేమ శాతం వచ్చిన ఏ ఒక్క ధాన్యం గింజ కూడా కేంద్రాల్లో ఉండకుడదని .. కొనుగోలు లో ఎలాంటి ఆలస్యం జరగకూడదన్నారు. ఓపీఎంఎస్ లో కూడా ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్ ,ఆర్డీవో వెంకన్న, తాసిల్దార్ లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# సన్న బియ్యంతో లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం గ్రామంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు-నిర్మల దంపతులకు 24 కిలోల సన్న బియ్యం వచ్చాయి.ఆ అభిమానంతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని తమ ఇంటికి పిలిచి ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతో భోజనం పెట్టారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారన్నారు. అభివృద్ధి సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ప్రజాపాలన నడుస్తోందని ఆయన తెలిపారు.గత పది సంవత్సరాలు అసమర్ధ ప్రభుత్వం నడిపిన బిఆర్ఎస్ పార్టీ ఇందిరమ్మ ప్రభుత్వం ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.అందరినీ మభ్యపెట్టి మోసం చేసి పది సంవత్సరాలు పాలన చేశారని ఆయన విమర్శించారు. ఇప్పుడు ఉన్నది పేదల ప్రభుత్వం అని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు బి బ్లాక్ అధ్యక్షులు



జెర్రిపోతుల సత్యనారాయణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్ కుక్కల హనుమంతరావు కోడాలి గోవిందరావు రేగూరి హనుమంతరావు దోసపాటి శేఖర్ నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు కొత్తపల్లి సుబ్బయ్య గట్టిగుండ్ల విజయ్ మారుతి కోటి ధనవత్ సంతోష్ సుంకర భూ చక్రవర్తి నంబూరి నరేష్ పాషా లాలు మారుతి సురేష్ లీలావతి నరేందర్ బచ్చలికూరి ప్రసాద్ బచ్చలికూరి వినోద్ బచ్చలకూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాయల కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్



ఖమ్మం /అక్షిత బ్యూరో :

తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు కి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ వారి నివాసములో మర్యాద పూవాకంగా కలిసి శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ మాదిగ నాయకులు జంగం వెంకయ్య పుల్లూరు శ్రీనివాస్ సగ్గుర్తి వంశీ సూరారపు కృష్ణ మాదిగ పాల్గొన్నారు.

# ధూప దీప నైవేద్యా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి...!

### విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లాలోని అన్ని దేవాలయాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ధూప దీప నైవేద్య పథకానికి దరఖాస్తు చేసుకోవాలని... అన్ని దేవాలయాలకు ధూప దీప నైవేద్య పథకం కింద అవకాశం కల్పించాలని... నిబంధనల పేరిట దేవాలయాలను చిన్నచూపు చూడొద్దని ధూప దీప నైవేద్యాలకి ఇచ్చే పథకాన్ని ఈ నెల 24/05/2025, చివరి తేదీ,4000, 6000, నుంచి 10000 15000 పెంచాలని... విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు మంచాల రవీందర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రంగ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు ధూప దీప నైవేద్య పథకానికి దరఖాస్తుల ఆహ్వానం. ధూప దీప నైవేద్య పథకాన్ని తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాలకు నెలకు రూ. 4 వేలు ధూప దీప నైవేద్యం కోసం, రూ. 6 వేల.ఈ పథకం కోసం దరఖాస్తుదారులు పూర్తి చేసిన అప్లికేషన్లను పాత జిల్లా సహాయ కమినర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆఫీసులో 24/5/2025లోగా సమర్పించాలిఅప్లికేషన్లను వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోగలరు ఆలయ అర్చకులు ఆలయ కమిటీ వారు ఎండోమెంట్ శాఖను మరియు విశ్వహిందూ పరిషత్ వారిని సంప్రదించి సరియైన పత్రాలతో అప్లై చేసుకోవాలని అందరూ దేవాలయ అర్చకులకు, కమిటీలకు, విశ్వహిందూ పరిషత్ విజ్ఞప్తి చేస్తుంది.



# ఘనంగా బిజెపి జిల్లా కార్యదర్శి, టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ జన్మదిన వేడుకలు..



పటాన్ చేరు అక్షిత ప్రతినిధి..

సోమవారం రోజు సంగారెడ్డి జిల్లా పటాన్చెరు లోని ఆయన నివాసం లో మిత్రులు కార్యకర్తల మధ్యన బిజెపి జిల్లా కార్యదర్శి, టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. తన మిత్రులు పార్టీకార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.ప్రజా సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుండి మహిళలు అందేలా చూస్తూ మరియు అనాధ పిల్లలు, అనాధ వృద్ధులకు.., ప్రజా శ్రేయస్సు కోసం అనునిత్యం తపన పడే ఒక మంచి నాయకుడు. కోవిడ్ - 19లో వారు చేసి సేవల వర్ణనీతం, అందరి ఆదరాభిమానం మన్నలు పొందారు..ఇలాంటి గొప్ప మనసున్న నాయకులు మన ఆత్మ బంధువు ఈరోజు వారి పుట్టినరోజు సందర్భంగా బైండ్ల కుమార్, బిజెపి సీనియర్ నేత జిల్లా కార్యదర్శి , టెలికాం బోర్డు సభ్యులు కి మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి జిల్లా మాజీ మహిళా మోర్చ మాజీ అధ్యక్షులు , దిశా కమిటీ మెంబర్ కొల్లోల సుజాత గారు మరియు మహిళా కార్యకర్తలు %d% పటాన్చెరు 113వ డివిజన్ గౌతం నగర్ భూత్ అధ్యక్షులు చిట్ల కుందన్ ముదిరాజ్ మరియు చిట్ల.శివ కుమార్ ముదిరాజ్, పి ఆర్, మీడియా కన్సల్టెంట్ లు.ఈ సందర్భంగా టెలికం బోర్డు మెంబర్ కుమార్ మాట్లాడుతూ.., తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



# హిస్సా,ఇజ్జత్,హుకుమత్,నినాద మే బీసీల రాజ్యాధికార పోరాటం

## విశ్రాంత ఐ, ఏ,ఎస్ అధికారి టి,చిరంజీవులు

## కులగనన తోనే బీసీలకు గుర్తింపు,బీసీ క్లాస్ కాదు,బీసీ కులాలు లెక్క తేల్చాలి

## అపుడే వాటా తేలుతుంది

## స్థానిక సంస్థల ఎన్నికల్లో,రాష్ట్ర ఉద్యోగాల్లో,విద్యలో వెంటనే రిజర్వేషన్ అమలు చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సోమవారం వరంగల్ జిల్లాలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో బిసి ఇంటలెక్చువల్ సమావేశం నిర్వహించారు జిల్లా కోఆర్డినేటర్ మండల పరిశరాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత ఐఏఎస్ అధికారి బిసి ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకుడు టి చిరంజీవిలు విచ్చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చిరంజీవిలు మాట్లాడుతూ దేశంలో అధికంగా ఉన్నటువంటి బీసీలు స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లు గడిచిన సరైన ఫలాలు పొందలేకపోతున్నారని బీసీలు అంటే కనీస లెక్కలు ప్రభుత్వాల దగ్గర లేవని ఒక ప్రభుత్వం చేద్దామంటే ఇంకో ప్రభుత్వం దానిని విస్మరించి ఎన్నికల్లో విజయం సాధించిన దాఖలాలు పూర్వం ఉన్నాయని అన్నారు. కానీ అదే రాజకీయ పార్టీలు బీసీల రాజకీయ చైతన్యం విద్యా మార్పు సామాజిక అవగాహనలు తెలుసుకున్నాక వారి పోరాట స్ఫూర్తి ప్రభుత్వాలు గ్రహించి తెలంగాణ రాష్ట్రంలో కులగణన అనంతరం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా కులగలను చేసేందుకు ముందుకు వచ్చిందని దీనిని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం స్వాగతిస్తుందని ఎటువంటి షరతులు లేకుండా దేశంలో రాష్ట్రంలో 60% పైగా ఉన్న బీసీ వర్గాలకు అన్ని రంగాల్లో వాటా కల్పించాలని కానీ ఇది శాశ్వత పరిష్కారం కాదని కేవలం బీసీల రాజ్యాధికారంతోనే సంపూర్ణ విజయం చేకూరుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎటువంటి షరతులు లేకుండా స్థానిక సంస్థల్లో అలాగే ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించి కుల గణన రాష్ట్రంలో కేంద్రంలో సంపూర్ణంగా అమలు చేసినప్పుడే ఆయా పార్టీలకు మనుగడ ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ రాబోయే రోజుల్లో తామెంతో తమకంతా అనే నినాదంతో, ఇస్సా, ఇజ్జత్,హు, అనే నినాదంతో బీసీలంతా ఏకమై ముందుకు సాగుతున్నారని తమ హక్కుల సాధనకు భవిష్యత్ ఉద్యమ నిర్మాణం చేపట్టబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఇంటలెక్చువల్ ఫోరం ప్రతినిధులు డాక్టర్ మృత్యుంజయుడు, ఉద్యమకారుడు అశోక్, చామకూర రాజు, వీరస్వామి, సూర్య కిరణ్, శంకర్రావు, డాక్టర్ పాలడుగుల సురేందర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు సురేష్ కుమార్ భాస్కర్ దేవిక విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.







# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది,వివరాలలోకి వెళితే శ్రీనివాస్ 48 లక్ష్మీ భార్య భర్తలు సూరారం శివాలయ నగర్ లో ఉంటూ జీవనం సాగిస్తున్నారు వారికి ఒక కుమారుడు, గండిమైసమ్మ లోని గ్లాండ్ ఫార్మా కంపెనీలో మెషిన్ ఆపరేటర్ గా పనిచేస్తుండగా,కుమారుడు ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్నాడు,చేసిన అప్పులు తీర్చలేక,అప్పు ఇచ్చిన వాళ్ళు ఇబ్బందులకు గురిచేస్తుండడంతో ఆర్థిక ఇబ్బందులు తాళలేక సోమవారం పెట్రోల్ పోలీసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు,కుటుంబ సభ్యులు,స్థానికులు క్షతగాత్రుణ్ణి చికిచ్చనిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు,50 శాతం గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు సమాచారం,కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు దర్యాప్తు ప్రారభించినట్లు సిఐ భరత్ కుమార్ తెలిపాడు...

# కె.ఆర్.ఆర్ జూనియర్ కళాశాల లో అడ్మిషన్లు ప్రారంభం

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ యన్. రమణారెడ్డి తెలిపారు. ఎలాంటి ఫీజులు లేకుండా కళాశాలలో చేరి, ఉచిత విద్యను అభ్యసించవచ్చునని, కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి ఉచిత హాస్టల్ వసతి సౌకర్యం ఉన్నదని, అమ్మాయిలకు, అబ్బాయిలకు వేరువేరు హాస్టల్స్ ఉన్నాయని తెలిపారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇస్తామని, కళాశాలలో చేరిన ప్రతి ఒక్క విద్యార్థికి స్కాలర్షిప్ సౌకర్యం, ఇంటి వద్ద నుండి కళాశాలకు వచ్చే వారికి బస్సు పాస్ సౌకర్యం ఉన్నదని తెలిపారు.

కళాశాలలోని జనరల్ గ్రూపులు...

ఎంపీసీ... 80 సీట్ల బైపిసి.. 80 సీట్లు హెచ్ ఇ సి.. 80 సీట్లు సిఇసి... 80 సీట్లు ఉన్నాయని కళాశాలలో వృత్తి విద్యా కోర్సులలో ప్రతి గ్రూపు నందు 40 సీట్లు ఉన్నాయని... ఎం పి హెచ్ డబ్ల్యు ఎఫ్ 40(నర్సింగ్) ఏ అండ్ టి ...40(అకౌంటెన్సీ అండ్ టాక్సేషన్ ) సిటీ.. 40(కన్స్ట్రక్షన్ అండ్ టెక్నాలజీ) ఉన్నాయని ఆయన తెలిపారు. మొదటి విడత అడ్మిషన్లు మే 30వ తేదీ వరకు జరగనున్నాయని తెలిపారు. కళాశాలలో చేరి అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చునని, కళాశాలకు పని దినాలలో ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు స్వయంగా వచ్చి కానీ ఫోన్ ద్వారా కానీ జాయిన్ కావచ్చునని తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్... 9705968036 9963044160



# భూభారతి రెవెన్యూ సదస్సులను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

భూభారతి రెవెన్యూ సదస్సులను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అధికారులకు సూచించారు. భూభారతి చట్టం అమలు కోసం సూర్యాపేట జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం, తాళ్ల మల్కాపురం రెవిన్యూ గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్టుగా గరిడేపల్లి మండలంను ఎంచుకోవడం జరిగిందని,గరిడేపల్లి లో ఏప్రిల్ 17 న భూభారతి చట్టం అమలు, భూ సమస్యలపై రైతులకు అవగాహన కల్పించామని,భూ సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తు పెట్టుకోవాలని, ఆర్డిఓ ఆధ్వర్యంలో వాటిని పరిష్కరించడము జరుగుతుందన్నారు.ధరణి చట్టం ఉన్నప్పుడు ఏదైనా సమస్య పరిష్కారం కావాలంటే సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని,కానీ భూభారతి చట్టంలో ఆర్డిఓ ఆధ్వర్యంలో అంతకుమించి కలెక్టర్ ద్వారా సమస్యకు పరిష్కారం జరుగుతుందన్నారు. కొన్ని సమస్యలైతే తహసిల్దార్ ఆధ్వర్యంలో కూడా జరుగుతాయని తెలిపారు.సాదా బైనామాలు ఆర్డీవో ఆధ్వర్యంలో పరిష్కారం అవుతాయని తెలిపారు. రైతులు అడిగిన పలు సందేశాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ ఎన్ రాజేందర్ రెడ్డి తహసిల్దార్ బండ కవితా రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి, తబ్రేజ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్, రాంబాబు అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం సీనియారిటీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి

**కోదాడ అక్షిత ప్రతినిధి**



ఉద్యోగ విరమణ పొంది ఏడాది కాలం పూర్తి అయిన నేటి వరకు ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించక పోవడం బాధాకరమని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి చుండూరు ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కోదాడ ఎస్ టి ఓ కార్యాలయం ఆవరణము నందు నిరసన తెలిపి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగ విరమణ చేసి కుటుంబ బాధ్యతలు, అనారోగ్యాలతో బాధపడుతున్న రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కాగా ఏడాది కాలం నుంచి బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తున్న వారికి మంజూరు చేయకుండా ఇటీవల రిటైర్డ్ అయిన ఉపాధ్యాయ సంఘ నాయకులమని చెప్పుకునే వారు మరికొందరు దొడ్డి దారిన పైరవీల ద్వారా బెనిఫిట్స్ అన్ని మంజూరుచేయించుకున్నారని ఆరోపించారు. అక్రమంగా బెనిఫిట్స్ మంజూరు చేసిన అధికారులను ఈ కుబేర్ నుండి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. పైరవీల ద్వారా అక్రమంగా లబ్ధి పొందిన వారి నుండి రికవరీ చేసి సీనియారిటీ ప్రాతిపదికన బెనిఫిట్స్ అందించాలని సంఘ పక్షాన ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ టి ఓ కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సమావేశంలో టాప్రా సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు శివరామయ్య, రిటైర్డ్ ఉద్యోగులు గోవిందరావు, మేకల సుధాకర్ రావు, తెల్లాకుల నాగేశ్వరరావు, కే గోపి,సిరంగి నరసింహారావు, కే కృష్ణవేణి, టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు భిక్షం తదితరులు పాల్గొన్నారు........

# మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి సహెూద్యోగుల ఆర్థిక సాయం




**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఆకస్మికంగా మరణించిన తమ తోటి కానిస్టేబుల్‌బి కుటుంబానికి తమ వంతు బాధ్యతగా ఆర్థిక సాయాన్ని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ చేతుల మీదుగా అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏ. ఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న 2013 బ్యాచ్ కు చెందిన బండారి కిరణ్ కుమార్, గత ఏడాది నవంబర్ 16 తారీఖున ఆకస్మికంగా మరణించాడు. దీనితో మరణించిన తమ మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలనే ఆలోచన మరణించిన కానిస్టేబుల్ బ్యాచ్ కు చెందిన వరంగల్ కమిషనరేట్, ఆదిలాబాద్ జిల్లాకు,పోలీస్ కానిస్టేబుళ్ళతో పాటు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది సమకుర్చిన 2లక్షల87వేల రూపాయల్లో 2లక్షల50వేల రూపాయలను రికరింగ్ డిపాజిట్ పత్రాలతో, ఇంటి అవసరాల నిమిత్తం 37వేల రూపాయల నగదును వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు అందజేశాసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మరణించి కానిస్టేబుల్ కుటుంబానికి సహెూద్యోగులు తమవంతు కర్తవ్యవంగా ఆర్థిక సాయం అందించడం చాలా సంతోషకరమైన విషయమని, బాధల్లో వున్న వ్యక్తులకు సాయం అందించడం ఓ బాధ్యతగా భావించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఆర్. ఐ సింహాచలం శ్రీనివాస్ తో పాటు కానిస్టేబుళ్లు శివ, రాజు పాల్గొన్నారు.

# సమాజాన్ని మీడియా ప్రతిబింబించాలి

## కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ బి సురేష్ లాల్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సమాజంలో చోటు చేసుకున్న పరిణామాలు సంఘటనలను రాజకీయం ఒక చిత్రాన్ని ప్రజల మనోగతాన్ని మీడియా ప్రతిబించాలని కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ బి సురేష్ లాల్ చెప్పారు. కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం 2022బి2024 జర్నలిజం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమంకు దూర విద్య కేంద్రం సమావేశం మందిరంలో జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు, సమావేశానికి ముందుగా పహల్గం లో ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారికి సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. పేదరికం నిరక్షరాస్యత ఆకలి లాంటి రుగ్మతలు లేని సమాజం ఉండాలని జర్నలిస్టులు తపన పడాలని ప్రొఫెసర్ బి సురేష్ లాల్ ఆకాంక్షించారు. జర్నలిస్టులు మంచి సమాజం కోసం నిరంతరం నిఘా వేసుకొని ఉండాలన్నారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మధ్యమాల విస్తృతి మూలంగా ప్రపంచంలో ఏ సంఘటన జరిగిన కణాల్లో శరవేగంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టులకు సృజనాత్మకత ఉండాలని ఆచార్య బి సురేష్ లాల్ సూచించారు. జర్నలిజంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవడానికి జర్నలిజం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటు కాలంతో పోటీ పడి పనిచేసే తత్వం ఉండాలని ఆయన చెప్పారు.ప్రపంచీకరణ నేపథ్యంలో శాస్త్ర సాంకేతిక రంగంలో వచ్చిన మార్పు మూలంగా గుర్తించిన మేద (ఏ ఐ) మిషన్ లర్నింగ్ (ఎం ఎల్) మీడియా స్వరూపంలో మార్చేశాయనీ బి సురేష్ చెప్పారు. గౌరవ అతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారి ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజం పట్ల కుటుంబం పట్ల బాధ్యతగా వ్యవహరించాల న్నారు. జర్నలిస్టులు సత్ప్రవర్తనతో మెలగాలని చెప్పారు. జర్నలిజం కోర్స్ చదివితే సమాజాన్ని చదివినట్టుగా ఉంటుందని డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి చెప్పారు తెలంగాణలోని వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల మట్టి వాసన తెలిసిన వ్యక్తిగా ఈ ప్రాంతానికి వచ్చానని ఆయన తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం కు చెందిన డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి దేశ, రాష్ట్ర నలుమూలల్లో ప్రముఖ జర్నలిస్టులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారని






ఆయన చెప్పారు. వరంగల్ లోని జనధర్మ, వరంగల్ వాణి దినపత్రికలను తాను లెటర్ ప్రెస్ లో చూసానని ప్రస్తుతం డిజిటల్ మీడియాను చూస్తున్నానని డాక్టర్ వెంకటరమణ గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిజం కోర్స్ చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు కొదవ లేదన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహారాములు, పెరుమళ్ళ వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, చిరంజీవి, డాక్టర్ శంకర్, సిబ్బంది ప్రనుప్,విద్యార్థులు ఈర్ల కుమార్, దుబాసి రవీందర్,బి కమలాకర్,పున్నంచందర్,సునీత,మహెూన్నత, కే బాబురావు,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలు పరిష్కరించని అధికారుల పై చర్యలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సత్యపాల్, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, లు ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం 136 దరఖాస్తులు రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అందులో రెవెన్యూ శాఖ సమస్యలపై 48, గృహ నిర్మాణ శాఖ హౌసింగ్ 43 దరఖాస్తులు, మిగతా శాఖలకు సంబంధించిన 45 దరకాస్తులు ఉన్నాయి. సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సమ్మెలోకి అంగన్ వాడిలు

## రేఖల మమతకు సమ్మె నోటీస్

మిర్యాలగూడ, మే 5 అక్షిత ప్రతినిధి :

ఈ నెల 20న జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ పాల్గొంటున్నారని సిఐటియు అను బంధ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ నేతలు సోమ వారం ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు మిర్యాలగూడ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమతకు సమ్మె నోటీసు అందజేశారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మికులు పాల్గొంటున్నారని వారు తెలిపారు. అంగన్వాడి టీచర్స్, ఆయాల సమస్యలతో పాటు కార్మికుల అపరిష్కృత ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని ఆరోపించారు. అంగన్వాడీలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని ఆరోపించారు.పి కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త సమ్మె నిర్వహిస్తు న్నట్టు, రాష్ట్రంలో సిఐటియు అనుబంధ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ కూడ పాల్గొంటున్నాదని వారు తెలిపారు. కార్మిక వివాదాల చట్టం 1947లోని సెక్షన్ – 22సిలోని సబ్ సెక్షన్ (1) ప్రకారం నోటీస్ ఇచ్చినట్టు వారు తెలిపారు. సిఐటియు నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, జిల్లా కమిటీ సభ్యులు ప్రమీల, స్వరాజ్యం, సైదమ్మ, అరుణ, రషిద, విజయలక్ష్మి, విజయ, రాధాబాయిలు పాల్గొన్నారు.

# కాల్వల్లో చెత్త వేయొద్దు



మిర్యాలగూడ మే 5 అక్షిత ప్రతినిధి :

మురికి కాల్వల్లో చెత్త వేస్తే ఎంత పని చేసిన నిరుపయోగం అవుతుందని మిర్యాలగూడ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల చైతన్యం కోసం మున్సిపల్ కార్మికులు వీడియో తయారు చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. వార్డుల్లో చిన్న మురికి కాల్వల్లో, ప్రధాన రోడ్డులోని మురికి కాల్వల్లో ప్లాస్టిక్, డబ్బాలు, డాక్టర్స్ కాలనీలో మెడికల్ బయో వేస్ట్, సిరంజిలు, ఆపరేషన్ వ్యర్థాలు రోడ్డు మీద, చికెన్ సెంటర్ల వ్యర్థాలు, మురికి కాల్వల్లో వేయడం రోజు వారి పనిగా మారింది. విద్యావంతులు, దుకాణాదారులు, మహిళలు, పిల్లలు మురికి కాల్వల్లో చెత్త వేస్తున్నారు. మురికి కాల్వలు శుభ్రపర్చిన గంటలోనే చెత్తతో పేరుకు పోతున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలలో చైతన్యం రావాలని మేము ఎంత పనిచేసిన బూడిదలో పోసిన పన్నీరు అవుతుందంటున్నారు. ఇప్పటి నుండి అయినా చెత్త బుట్టలను ఉపయోగించి చెత్త ఆటోలో కానీ చెత్త ట్రాక్టర్లో వేయండని సిబ్బంది ప్రచారం చేస్తున్నారు. మన పరిశుభ్రత – మన ఆరోగ్యం పారిశుధ్య కార్మికుల వీడియో వైరల్ చేస్తున్నారు.

# భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

వరంగల్, అక్షిత బ్యూరో:

సోమవారం భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి, మండలంలోని బండవుతాపూర్, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు తో కలసి పాల్గొన్నజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద. భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద.ఈ కార్యక్రమాల్లో డిఆర్ ఓ విజయలక్ష్మి,రెవిన్యూ అధికారులు,తదితరులు. పాల్గొన్నారు.

# అర్హత లేని వారికే ఇందిరమ్మ ఇల్లు

-నేలకొండపల్లిలో బాధితుల ధర్నా

ఖమ్మం /అక్షిత బ్యూరో్ :

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీలు చెప్పినా అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను తీవ్ర అన్యాయం చేస్తున్నారని పలు గ్రామాలలో పేదలు భగ్గుమంటున్నారు. పూరి గుడిసెలలో ఉండే వారికి కాకుండా ఎకరం రెండు ఎకరాలు మూడు ఎకరాలు కార్లు ప్లాట్లు బంగ్లాలు ఉన్నవారికి అధికారులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఆవేదనతో ధర్నాలకు సిద్ధమవుచున్నారు. నిన్న చెన్నారం గ్రామంలో అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇండ్లను కట్టబెట్టి అర్హత ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాకుండా చేశారని నేలకొండపల్లి ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. నాయకులు సూచించిన వారికి కాకుండా నిజమైన పేద వర్గాలకు న్యాయం చేయాలన్నారు.

# కె.శంకర్ నాయక్‌కు ఘన సత్కారం

మిర్యాలగూడ, మే 5 అక్షిత ప్రతినిధి :



మిర్యాలగూడ పట్టణం 10 వార్డ్ నందిపహాడ్ లో నూతనంగా ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా డిసిసి అధ్యక్షుడు కె.శంకర్ నాయక్ ను సోమవారం ఆత్మీయ సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. ఆదర్శ రైతు జొన్నలగడ్డ మోహన్ రెడ్డి, పగడాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో శంకర్ నాయక్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో పాటు, కాంగ్రెస్లో మొదటి నుంచి కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రామకృష్ణారెడ్డి, డి. శేఖర్ రెడ్డి, నాగునాయక్, జె.కోటిరెడ్డి, అశోక్, భీమేష్, పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

మిర్యాలగూడ, మే 5 అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ మండలం యాదగారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. శిబిరంలో 11 నుండి 14 సంవత్సరాల వయసున్న విద్యార్థులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి బాలూనాయక్ కోరారు. అదేవి ధంగా క్రీడల వలన వివిధ ఉద్యోగాల్లో రిజర్వేషన్ పొందవ చ్చన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. శిక్షణ శిబిరంలో కబడ్డీ, వాలీబాల్, అల్లికలు, డాన్స్ నేర్పి స్తున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, ఎంపీటీసీ వెంకటయ్య, అంతర్జాతీయ క్రీడా కారిణి మౌనిక, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకటరత్నం, పుష్ప లత సైదయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు సోమయ్య పాల్గొన్నారు



# అనాధ ఆశ్రమంలో అన్నదానం.

కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ మండల పరిధిలోని అశోక్ నగర్ లో గల స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాధాశ్రమంలో సోమవారం చిలుకూరు కు చెందిన అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ చిలుకూరు మండల అధ్యక్షులు అనంతుల రాము, ఉష దంపతుల కుమార్తె ఆనంతుల చెన్విత 10 వ పుట్టినరోజు వేడుకలను అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాధ,మానసిక వికలాంగుల పిల్లల మధ్య తమ కుమార్తె జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు.అనాధ పిల్లలకు తన వంతు సహాయ సహకారాలుఎల్లవేళలా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

